ప్రజాశక్తి

ఆదివారం 5 ఫిబ్రవరి 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

దాడులు చేసినవారు బయటికి..

బాధితులు జైలుకా.?

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నియోజకవర్గంలో దళితులకు జరిగే న్యాయం ఇదేనా?
- సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశకి-భట్టిప్రోలు

దళితులపై దాడులు చేసిన వారు బయటికి రాగా.. దాడులకు గురైన దళితులు లోపలికా (జైలుకా)? ఇదేనా అధికారపార్టీ నైజం అని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కొల్లూరు మండలం, చింతల్లంక ఘటనలో పోలీసుల సాక్షిగా పెసర్లంక, గాజుల్లంక గ్రామాల కాపు సామాజికవర్గానికి చెందిన పెత్తందారులు దళితులపై దాడి చేసి గాయపర్చి కులం పేరుతో దూషించారని.. కానీ వారికి బెయిల్ మంజూరు చేసి.. దాడులకు గురైన దళితుల పక్షాన నిలబడ్డ నాయకుడు తోడేటి సురేష్‌కు బెయిల్ ఇవ్వకుండా రిమాండ్ విధించడం ఏమిటని ప్రశ్నించారు. దీనిని సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఎస్‌సి రిజర్వ్ నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నాగార్జున నియోజకవర్గంలో దళితులకు జరిగే న్యాయం ఇదేనా? అని ప్రశ్నించారు. దళిత మంత్రిగా ఉన్న నాగార్జున దళితుల పక్షమా? లేక పెత్తందారులుగా ఉన్న వైసిపి నాయకుల పక్షమా? అనేది తేలాల్సి ఉందన్నారు. ఈ విషయంలో సిపిఎంగా భవిష్యత్ కార్యాచరణ చేపట్టనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

పశువుల బీడుగా మిరప తోట

- తెగుళ్ల కారణంగా పంటను వదిలేస్తున్న రైతులు
- అప్పుల్లో కూరుకుపోతున్న కర్షకులు

పశువులకు వదిలేసిన మిరప తోట

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మిరప రైతులు ఈ ఏడాది అప్పుల్లో కూరుకుపోయారు. ఆరుగాలం కష్టించినా పంట చేతికొచ్చే సరికి ఏదొక సమస్య వెంటాడుతోంది. పెట్టుబడులు కూడా రాని పరిస్థితి. మొన్న తుపాన్ కారణంగా కాపంతా నేలరాలగా.. ప్రస్తుతం తెగుళ్ల కారణంగా పంట దిగుబడి గణనీయంగా తగ్గింది. కాయల్లో కూడా నాణ్యత లేదు. దీంతో రైతులు కొంత పంటను తక్కువ ధరకు అమ్ముకుంటుండగా.. పొలాన్ని పశువులకు వదిలేశారు.

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో కలిపి ఈ ఏడాది 23,850 ఎకరాల్లో మిరప తోటలు సాగు చేశారు. ఒక్కో ఎకరా మిరపతోట సాగు చేయడానికి రూ.75 వేల నుంచి రూ. లక్ష దాకా ఖర్చు చేశారు. ఇంటిల్లిపాదీ పొలంలోనే కష్టం చేశారు. తోటలు ఏపుగా పెరిగి పూత, పిందె వచ్చే సమయంలోనే వారం రోజుల పాటు మాయదారి తుఫాన్ రావడంతో కాపంతా నేలరాలింది. ఎలాగోలా తిరిగి బలం ఎరువులు చల్లి తోటలను కాపాడుకునే క్రమంలోనే మాయదారి తెగుళ్ల సోకాయి. దీంతో పూత, పిందె, ఆకులు రాలిపోవడం ప్రారంభమయ్యాయి. అరకొరగా ▶ 2లో

కెజిబివి ఉపాధ్యాయులకు

రెగ్యులర్ టైంస్కేల్ ఇవ్వాలి

క్యాంపెయిన్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-తర్లుపాడు

కెజిబివి ఉపాధ్యాయులకు రెగ్యులర్ టైం స్కేల్ ఇవ్వాలని పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి క్యాంపెయిన్ చేస్తూ గ్రాడ్యుయేట్లను శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపుగా 360 కస్తూరిబా గాంధీ స్కూల్స్ ఉన్నాయని, డ్రాపవుట్ బాలికలను ఉద్దేశించి కేంద్రం స్థాపించిన ఈ స్కూళ్లు నేడు ఇంగ్లీష్ మీడియంలో ఇంటర్ వరకు పొడిగించారని పేర్కొన్నారు. మంచి ప్రమాణాలతో ఈ పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. కానీ ఈ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు ఇచ్చే జీతాలు సక్రమంగా లేవన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వడం లేదన్నారు. ఈ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఎంఎస్సీ చదివిన ఉపాధ్యాయులకు రూ.12 వేలు జీతం ఇస్తున్నారంటే ఎవరూ నమ్మరని పేర్కొన్నారు. రోజుకు రూ.400తో వీరు పని చెయ్యాలని చెప్పడం కేవలం శ్రమదోపిడీనేనన్నారు. ఉపాధ్యాయ సమస్యలు, కెజిబివిల పట్ల అవగాహన కలిగిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, మీ సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని మీగడ వెంకటేశ్వరరెడ్డి కోరారు. ఆయన వెంట యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెన్నా వెంకటరెడ్డి, మండల బాధ్యులు కృష్ణారెడ్డి, నాసరయ్య, బాలరాజు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఆర్.వెంకటరెడ్డి, డి.రఫి, బ్రహ్మానందం, కాశిరెడ్డి, యుటిఎఫ్ నాయకులు గుమ్మా బాలనాగయ్య పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత 'భక్తయ్య'

- అభ్యుదయ భావాలతో సమాజాభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి
- ఎమ్మెల్సీ లక్ష్మణరావు

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నేటి యువత గోగినేని న్యాషాభక్తరాజు (భక్తయ్య)ని స్ఫూర్తిగా తీసుకోవాలని పట్టభద్రుల ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఉప్పుగుండూరు మాజీసర్పంచ్ గోగినేని న్యాషాభక్తరాజు(భక్తయ్య) 39వ వర్ధంతి సభ సందర్భంగా విజ్ఞాన కేంద్ర భవన నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు భక్తయ్యవిజ్ఞాన కేంద్రం సభ్యులు టి.శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ భక్తయ్య 30 సంవత్సరాల పాటు గ్రామాభివద్ధికి ఎనలేని కషి చేయడం అభినందనీయమన్నారు అప్పట్లో అభ్యుదయ భావాలతో సమాజాభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసేవారన్నారు. గ్రామంలో అంటరానితనానికి వ్యతిరేకంగా కృషి చేయడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. గ్రామాభివద్ధికి ఆయన సొంత నిధులు కూడా ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. అప్పట్లో యువతను అభ్యుదయ మార్గంలో నడిపించేందుకు బాల సంఘాలు, ప్రజానాట్యమండలి ఏర్పాటుచేసి అనేకప్రాంతాల్లో ప్రజలను చైతన్యపరిచే విధంగా వీధి నాటికలు ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు పొందారన్నారు. రైతాంగ పోరాటాల్లో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. గ్రామాల్లోకి దళితులను రానివ్వని పరిస్థితుల్లో వారి కోసం బావులు తవ్వించడంతో పాటు తన ఇంటిలో బావి ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. భక్తయ్య లాంటి మహనీయుల గురించి భవిష్యత్ తరాల వారికి స్ఫూర్తిగా ఉండే విధంగా మహనీయుల పేరు మీద విజ్ఞాన కేంద్ర భవనం నిర్మించడం జరుగుతుందన్నారు. అందులోభాగంగా ఉప్పుగుండూరులో భక్తయ్య పేరు మీద నిర్మిస్తున్న ▶ 2లో

జెండా ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడుతున్న అనిల్‌కుమార్

ప్రజా ఉద్యమాలకు పాటలే ఊతం

▶ 8లో

నాణ్యత నైపుణ్యత నమ్మకం నల్లూరి

ప్రముఖ సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు

డా॥ బేరి ఆంజనేయులు రెడ్డి గారు

MBBS, MD (General Medicine)

PG Diploma in Cardiology ; PG Diploma in Clinical Endocrinology & Diabetes ; PG Diploma in Thyroid Disorders

Graduate in recent advances in Virology

నల్లూరి నర్సింగ్ హోమ్ నందు పూర్తికాలం కన్సల్టెంట్‌గా వైద్య సేవలందిస్తున్నారు.

వైద్య సేవలు

- డయాబెటిస్
- పాయిజన్ కేసులు
- విషజ్వరాలు (చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్, సాధారణ జ్వరం)
- బి.పి, షుగర్
- థైరాయిడ్, లివర్, కిడ్నీ, గ్యాస్ట్రిక్ సమస్యలు
- పోస్ట్ కోవిడ్ కేసులు
- పాముకాటు, తేలుకాటు
- హెచ్.ఐ.వి., హెపటైటిస్
- వృద్ధులకు సంబంధించిన వ్యాధులకు చికిత్స
- చెడు వ్యసనాలకు బానిసైన వారికి ట్రీట్‌మెంట్

NNH Nalluri NURSING HOME Your Family Hospital

నల్లూరి నర్సింగ్ హోమ్

NABH PRE ACCREDITED · ISO 9001 IQMS CERTIFIED

కొత్తపట్నం రోడ్, ఒంగోలు, Ph : 08592-232923, Cell : 98856 76105

పశువుల బీడుగా మిరపతోట

(మొదటిపేజీ తరువాయి)

ఎకరాకు రెండు, మూడు క్వింటాళ్ళ చొప్పున వచ్చిన దిగుబడి కూడా తెల్ల కాయలుగా మారాయి. దీంతో మార్కెట్‌లో కొనే వాళ్ళే కరువయ్యారు. ఇంటి వద్దకు వచ్చిన వ్యాపారులకు క్వింటా రూ.10 వేల నుండి రూ.12వేలకు విక్రయించుకుంటున్నారు.

బోర్లు ఎండిపోవడంతో..

ఎలాగోలా తోటలను కాపాడుకునేందుకు ముందుకు వచ్చిన రైతులకు వారి పొలాల్లోని వ్యవసాయ బోర్లు ఒక్కసారిగా ఎండిపోయాయి. డ్రిల్లింగ్ చేయించినా ప్రయోజనం లేదు. దీంతో తిరిగి రైతులు నీళ్ల పడతాయనే ఆశతో రూ.లక్ష మేరకు అదనపు పెట్టుబడి పెట్టి బోర్లు వేయిస్తున్నారు. వారం రోజుల వ్యవధిలోనే ఒక్కో గ్రామంలో వంద నుంచి 120 బోర్ల దాకా వేయించారు. వాటిలో గతుకుతూ పది, పదిహేను బోర్లకే నీళ్లు పడ్డాయి. మిగతా రైతులంతా నీళ్లు పడక అదనంగా పెట్టుబడి పెట్టి నష్టపోయారు.

గత్యంతరం లేక..

మిరప తోటలను ట్యాంకర్ల ద్వారా నీటిని తోలించుకొని తడులు పెట్టి బతికించుకుందామని రైతులు విశ్వప్రయత్నం చేస్తున్నా నీటి జాడలు లేవు. అరకొరగా ఎవరికైనా నీరు వస్తుంటే ఆ రైతులే వాటిని పొదుపుగా వాడుకొంటున్నారు. దీంతో గత్యంతరం లేక రైతులు మిరప తోటలను పశువుల బీడుగా వదిలేస్తున్నారు. ఇప్పటికే సుమారు వెయ్యి ఎకరాల్లో సాగు చేసిన మిరప తోటలను పశువుల మేతగా వదిలేశారు.

నాలుగు ఎకరాల్లో మిర్చి సాగు చేసి నష్టపోయా
వీరాంజనేయులు, రైతు, గోళ్ళ విడిపి

ఈ ఏడాది నాలుగు ఎకరాల్లో మిరప తోటను సాగు చేశారు. పెట్టుబడుల రూపంలో రూ.2 లక్షలు ఖర్చు చేశారు. అననుకూల పరిస్థితులను తట్టుకొని తోటను కాపాడుకుంటే తీరా బోరు ఎండిపోయింది. బోర్లు వేసినా నీరు పడటం లేదు. దీంతో గత్యంతరం లేక తోటను పశువుల బీడుగా వదిలేశా..

మిరప రైతులను ఆదుకోవాలి
గాలి వెంకట రామిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు

మిరప తోటలు సాగు చేసిన రైతులు ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం అందజేయాలి. లేకుంటే రైతులు అప్పులతో ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మిరప రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

స్ఫూర్తి ప్రదాత 'భక్తయ్య'

(మొదటిపేజీ తరువాయి)

భవన నిర్మాణ శంకుస్థాపనలో తనను భాగస్వాములను చేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం మంగమూరు ప్రజానాట్యమండలి బాలబాలికలు ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. కార్యక్రమంలో భక్తయ్య విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు జి.బసవపున్నయ్య, మక్కెన బాబురావు, కె.సుబ్బారావు, యు.వెంకటేశ్వర్లు, గోగినేని ఆంజనేయులు, ఎన్ రామారావు, భక్తయ్య అబిమానులు మాదాసు నాగేశ్వరరావు, యు.శ్రీనివాసప్రసాద్, ఎంపిటిసి మున్నంగి వెంకట్రావు, టి.శామ్యూల్, దివి శ్రీదర్, పేరాల చెన్నకేశవులు, కె.విజయకుమార్, గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పెద్దబ్బాయి, రైతుసంఘాల నాయకులు ఎస్‌కె.మాబు, జె.జయంతిబాబు, కాట్రగడ్డ బాబు, భక్తయ్య ముదిమనవరాలు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-మద్దిపాడు

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీలకు స్థానిక ఎంపీపీ వాకా అరుణ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధి కూలీలు పనులు చేసే సమయంలో ప్రథమ చికిత్స కోసం కిట్లు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఏపీఓ వాక్యావతి ఇనమనమెళ్లూరు ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, కూలీలు జి అడివయ్య, ఎం రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పురుగుమందు చల్లిన మామిడి తిని.. యువకుడు మృతి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్ (బాపట్ల జిల్లా)

పురుగుమందు చల్లిన మామిడికాయ తిని యువకుడు మతిచెందిన ఘటన బాపట్ల జిల్లా, మార్టూరు మండల పరిధిలోని కోనంకి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. మార్టూరు ఎస్సై కోడూరు కమలాకర్ తెలిపిన వివరాలు ప్రకారం.. కోనంకి గ్రామానికి చెందిన గుంటూరు మస్తానయ్య అదే గ్రామానికి చెందిన వేజెండ్ల రమేష్‌బాబు మామిడితోటలో తోటమాలిగా పనిచేస్తున్నాడు. గత నెలలో తాను పనిచేసే మామిడి తోటలో గడ్డి మందు చల్లాడు. కుమారుడు రాజేష్‌ని తోటలో కాపలాగా పెట్టి పనిమీద ఒంగోలు వెళ్లాడు. ఈ క్రమంలో రాజేష్ అక్కడ చెట్టుకి ఉన్న మామిడికాయ తిని కొద్దిసేపటికే వాంతి చేసుకుంటూ అక్కడే కుప్పకూలిపోయాడు. అదే సమయానికి అక్కడకి చేరుకున్న తండ్రి మస్తానయ్య కుమారుడిని ఆ పరిస్థితిలో చూసి.. ఏం జరిగిందని అడగ్గా జరిగిన విషయం చెప్పడంతో వెంటనే స్థానిక ఆర్‌ఎంపీ వైద్యుని వద్దకు తీసుకెళ్లాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గుంటూరు సమగ్ర ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శనివారం మృతిచెందాడని ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-ముండ్లమూరు

పొట్ట కూటికోసం వచ్చి విద్యుత్ షాక్‌కు గురైన యువకుడుకి తీవ్రగాయాలపాలైన సంఘటన మండలంలోని మారెళ్ల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్రం భద్రాచలంకు చెందిన కొందరు యువకులు మండలంలోని పలు గ్రామాల్లో కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు మార్చే పనులను చేస్తున్నారు. అందులో భాగంగా మారెళ్ల గ్రామంలో పనులు చేసేందుకు సిద్ధమై పూరిమెట్ల లైన్ ఎల్‌సి తీసుకొని ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేసేందుకు భద్రాచలంకు చెందిన వెంకటేశ్వర్లు అనే యువకుడు స్తంభం ఎక్కాడు. ఆ లైన్ మీదుగా ముండ్లమూరు విద్యుత్ లైన్ క్రాస్ అయింది. పూరిమెట్ల లైన్‌కు విద్యుత్ సరఫరా అయి ఆ యువకుడి చెయ్యి కాలిపోయింది.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరు మాజీ సర్పంచ్ గోగినేని న్యాషాభక్తరాజు(భక్తయ్య) 39వ వర్ధంతి సందర్భంగా కిమ్స్ వైద్యశాల సహకారంతో భక్తయ్య విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరానికీ విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ దేవరకొండ జయమ్మ ప్రారంభించారు. ఈ శిబిరంలో కళ్ళు గుండె, కీళ్ళనొప్పులు జనరల్ వ్యాధులు సంబంధించి పరీక్షలతో పాటు ఇసిజి బిపి షుగర్ పరీక్షలు 250 మందికి నిర్వహించి మందులు పంపిణీ చేశారు. భక్తయ్యను నేటియువత స్ఫూర్తిగా తీసుకోవాలని కొనియాడారు.

ఉప్పుగుండూరు మాజీ సర్పంచ్ గోగినేని న్యాషాభక్తరాజు 39వ వర్ధంతి సందర్భంగా ఆయన పేరున భక్తయ్యవిజ్ఞాన కేంద్రం ఆధ్యర్యంలో నిర్మించ తలపెట్టిన భవనం ప్రారంభ పనులను పట్టభద్రుల ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు శనివారం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో సొసైటీ చైర్మన్ ఉప్పుగుండూరి శ్రీనివాస ప్రసాదు, ఎంపిటిసిలు మున్నంగి వెంకట్రావు, మాదాసు నాగేశ్వరావు, గోగినేని ఆంజనేయులు, పేరాల చెన్నకేశవులు, కొలకలూరి విజయకుమా, కొంజేటి వెంకట సురేష్ బాబు, దివి శ్రీదర్ గుమ్మడి వెంకటేశ్వర్లు, మాదాసు రాంబాబు, మక్కెన బాబురావు, టి శ్రీకాంత్, జి బసవపున్నయ్య, యు వెంకటేశ్వర్లు, కె సుబ్బారావు, ఎన్ రామారావు, గుమ్మడి బాబురావు, భక్తయ్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సర్వే ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఏపి రాష్ట్ర సర్వే ఉద్యోగుల సంఘం నూతన డైరీని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ శనివారం ఒంగోలులోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అరుణ్ కుమార్ కోటి కార్యదర్శి వై బాబురావు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాళం వెంకటేశ్వర్లు, డిఐ శ్రీనివాసరావు జిల్లా కోశాధికారి శివకుమార్ విష్ణువర్ధన్ ఉపాధ్యక్షుడు సాయిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ నవీన్ సంఘం సీనియర్ నాయకులు ఏ శ్రీనివాసరావు నాయక్, మల్లికార్జున్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలుజాతి ఆవు పాలు శ్రేష్టమైనవి

ప్రజాశక్తి-చీమకుర్తి



ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ బేబిరాణి

ఒంగోలు జాతి ఆవుపాలు శ్రేష్టమైనవని జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ బేబిరాణి పేర్కొన్నారు. శనివారం మండలంలోని రామ తీర్థంలో పశు సంవర్ధకశాఖ మరియు పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరాన్ని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ బేబీరాణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆవుపాల వాడకంపై అవగాహన కల్పించాలని కోరారు. పశు గణాభివృద్ధి సంఘం ఒంగోలు నిర్వహణాధికారి డాక్టర్ కాలేషా మాట్లాడుతూ ఉచిత పశువైద్యశిబిరానికి రూ.20 వేలు, మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. జిల్లాలో ఆరు క్యాంపులు ఒంగోలు జాతి ఆవులకు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో 120 ఆవులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చీమకుర్తి పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జిహెచ్ వెంకటరెడ్డి, పశువైద్యులు డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ ప్రతాపరెడ్డి, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ కృపారావు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

ప్రజాశక్తి-పర్చూరు

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచే వారికి దాతల సహకారం మరువ లేనిదని యూనియన్ బ్యాంకు శాఖ డిప్యూటీ మేనేజరు కె దినేష్ పేర్కొన్నారు. ఇంకొల్లుకు చెందిన డాక్టర్ బొర్రా బొల్లయ్య, శ్రీమతి బొర్రా సరస్వతి ఛారిటబుల్ ట్రస్టు పక్షాన లేటు బొర్రా ఈశ్వరమ్మ మెమోరియల్ క్యాష్ అవార్డుల ప్రదానోత్సవం ఇంకొల్లు ఎన్ఆర్ అండ్ విఎస్ఆర్ బాలికోన్నత పాఠశాలలో జరిగింది. 2021-22 సంవత్సరానికి పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన షేక్ సమీరకు రూ.5 వేలు, రెండో స్థానం సాధించిన వి కావ్యకు రూ.3,500 అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి ఉదయకుమారి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, సిబ్బంది పాల్గొన్నారు.

భట్టిప్రోలులో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం శంకర్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి ప్రారంభించారు. పరీక్షల అనంతరం శాస్త్ర చికిత్సలు అవసరమైన వారిని వైద్యశాలకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి బుర్లే రాంప్రసాద్, కార్యదర్శి రాంకుమార్, పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న సర్పంచ్ రవికిరణ్మయి

కార్యదర్శిని వివరాలు అడుగుతున్న పీడీ బి ప్రసాద్

గృహ నిర్మాణాలు ప్రారంభించాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు మంగళవారం నాటికి ప్రారంభించి వేగవంతం చెయ్యాలని గృహ నిర్మాణ శాఖ పీడీ బి ప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గృహ నిర్మాణాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది నాటికి గృహ ప్రవేశాలు చేయాలని కోరారు. నిర్మాణాలు ప్రారంభించుకునే వారికి ప్రభుత్వం ద్వారా రూ.35 వేలు అందజేసి అవగాహన కల్పించాలన్నారు. అలాగే జగనన్న కాలనీలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి అర్జునరావు, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఈఓపిఆర్‌డి శేఖర్ బాబు, హౌసింగ్ ఏఈ స్వప్న తదితరులు ఉన్నారు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:111/2020

మన్నం వెంకట నారాయణ ... వాది

వర్సెస్

మన్నం రమణయ్య మరియు 21 మంది ఇతరులు ... ప్రతివాదులు

టు,

టు,

D11) బోయపాటి గోవిందయ్య తండ్రి రామయ్య, హిందూ, బిజినెస్, R/o యాచవరం గ్రామం, అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా.

D22) అమర పద్మ, భర్త శ్రీను, హిందూ, గృహిణి, R/o శామంతపూడి గ్రామం దర్శి మండలం ప్రకాశం జిల్లా,

నోటీసు

పై నంబరు గల దావాలో ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్ని సార్లు కోర్టు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీకు కోర్టు సమన్లు జారీ నిమిత్తం శ్రీ కోర్టు వారి ఆదేశములు మేరకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది. పై దావా యొక్క తదుపరి వాయిదా తేదీ: 28-02-2023న ఉన్నందున ఆరోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయెడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ :28-02-2023

ఉదయం గం.10.30ని. లకు. ఇట్లు

వరికూటి నాగరాజు, B.Com., B.L,
వాది తరపు న్యాయవాది,
పొదిలి,ప్రకాశం జిల్లా.
సెల్ :9440140498

ఆస్తికి అడ్డుగా ఉన్నారని..

తల్లి, చెల్లెళ్లపై దాడి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

మానసిక వికలాంగురాలైన కుమార్తెకు ఆదరువుగా ఉంటుందని ఇల్లు కట్టించిన తండ్రి గతించిపోవడంతో ఆ ఇంటిపై కన్నేసిన కుమారుడు తొమ్మిది నెలలు మోసి జన్మనిచ్చిన తల్లి, మానసిక వికలాంగురాలైన సోదరితో పాటు, తోబుట్టువులైన మరో ఇద్దరు చెల్లెళ్లపై భార్యతో కలిసి విచక్షణారహితంగా దాడి చేసిన ఘటన మండల పరిధిలోని ద్రోణాదుల గ్రామంలో శనివారం కలకలం రేపింది. పోలీసులు, బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ద్రోణాదుల గ్రామానికి చెందిన నూతక్కి రాఘవాచారికి భార్య జయమ్మ, కుమారుడు వీరనారాయణ, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వీరిలో పెద్ద కుమార్తె పార్వతి మానసిక వికలాంగు రాలు కావడంతో భవిష్యత్‌లో ఆమెకు ఆదరువుగా ఉంటుందని తండ్రి ద్రోణాదుల మెయిన్ సెంటర్‌లో నూతనంగా గృహం నిర్మించి 2022వ సంవత్సరం నవంబర్ నెలలో మృతి చెందాడు. అప్పటి నుంచి

వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులు, రోదిస్తున్న కుమార్తెలు

ఉమ్మడిగా ఉన్న 2.5 ఎకరాల వ్యవసాయ భూమిని కుమారుడు వీరనారాయణ కౌలుకు ఇచ్చుకొని వచ్చిన ఆదాయాన్ని ఇంట్లో ఇవ్వకుండా తానే అనుభవిస్తున్నాడు. ఈ క్రమంలో కొద్దీ రోజులుగా గృహప్రవేశం కూడా చేయని తమ ఇంట్లోకి తల్లి జయమ్మ కుమార్తెలతో కలిసి వెళ్లే ప్రయత్నం చేయగా కుమారుడు వీరనారాయణ, అతని భార్య పావని గత నాలుగు రోజులుగా వారిని ఇంట్లోకి వెళ్లనీయకుండా ప్రతిఘటించి ఇంటి బయట రోడ్డుపై నిలిపి ఉంచుతున్నారు. జరుగుతున్న గొడవను గమనించిన గ్రామపెద్దలు జోక్యం చేసుకొని సర్దిచెప్పినా లెక్క చేయకుండా శనివారం మధ్యాహ్నం వీరనారాయణ అతని భార్య పావని తల్లితో మరొకసారి ఘర్షణపడి తల్లి జయమ్మతో పాటు చెల్లెళ్లు అయిన పార్వతి, లలితకుమారిలను ఇంటి ముందు కింద పడేసి కాళ్ళు, చేతులతో విచక్షణారహితంగా దాడి చేసి కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. దాడిని గమనించిన స్థానికులు క్షతగాత్రులను మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు సమగ్ర ప్రభుత్వ వైద్యశాలకు 108లో తరలించారు. కాగా తల్లి జయమ్మపై దాడి జరిగిన ఘటనను స్థానికులు వీడియో తీసి ఆ దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చెయ్యడం గమనార్హం.. గుంటూరు ప్రభుత్వ వైద్య శాల నుంచి జరిగిన ఘటనపై అవుట్ పోస్ట్ పోలీసుల ద్వారా ఫిర్యాదు అందగానే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్ఐ మహ్మద్ బాషా తెలిపారు.

బంగారు దండ పేరుతో మోసం

ప్రజాశక్తి-ముండ్లమూరు

అత్యాశకుపోయి రూ.20 లక్షలు పోగొట్టుకున్న సంఘటన ముండ్లమూరులో జరిగింది. ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ కథనం మేరకు మండలంలోని తమ్మలూరుకు చెందిన ఆర్ఎంపి వైద్యుడుగా పని చేస్తున్న రొంపిచర్ల సీతారామస్వామి వద్దకు గత ఏడాది ఏప్రిల్ నెలలో కంజు పిట్టలు అమ్ముకొని జీవనం చేస్తున్న దంపతులు వైద్యం కోసం వచ్చారు. ఒక నెలలోనే నాలుగుసార్లు వచ్చి మాట కలిపి వైద్యుడికి దగ్గర అయ్యారు. వచ్చినప్పుడల్లా కంజు పిట్టలు తీసుకువచ్చి ఇచ్చి మచ్చిక చేసుకున్నారు. ఈ క్రమంలో తమ బంధువుల కుర్రోడు కేరళ రాష్ట్రంలో జెసిబి ఆపరేటర్‌గా పని చేస్తాడని, అతను పని చేసే సమయంలో బంగారం దొరికిందని అది తక్కువ ధరకు ఇప్పిస్తామని నమ్మబలికారు. అరవై లక్షల రూపాయల విలువ చేసే బంగారం ఇరవై లక్షల రూపాయలకే ఇప్పిస్తామని చెప్పారు. ఆశ పడిన ఆర్ఎంపీ వైద్యుడు 15-5-22న ఇరవై లక్షల రూపాయలు తీసుకొని చిత్తూరు జిల్లా మదనపల్లె సమీపంలోని వి కొత్తకోట వద్దగల బీరంగి చెరువు వద్ద వారికి నగదు అందజేశాడు. ఒక పూస ఇచ్చి పరీక్షించుకోమన్నారు. అది పరీక్షించగా బంగారమేనని తేలింది. దీనితో వారు ఇంటికి వచ్చి పరీక్షించగా వారు ఇచ్చిన దండ ఇత్తడి అని తేలింది. మోసపోయానని ఆర్ఎంపీ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు.

వృద్ధుడిని బలిగొన్న లారీ

ప్రజాశక్తి-కొండపి

ఓ లారీ వృద్ధుడ్ని బలిగొంది. ఈ సంఘటన కొండపిలోని జాళ్లపాలెం రోడ్డులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు నుంచి సిమెంట్ బ్రిక్స్‌వాడే డస్టు లారీలో వేసుకొని కొండపిలోని జాళ్లపాలెం రోడ్డులో ఒక సిమెంట్ బ్రిక్స్‌కు పడవేయాల్సి ఉంది. అదే క్రమంలో శనివారం ఉదయం కొండపిలోని జాళ్లపాలెం రోడ్డులో ఇరుకు సందులోకి వెళ్లేసరికి ఎదురుగా నాగులూరి కోటయ్య(70) అనే వృద్ధుడు రిక్షాను తోసుకుంటూ వస్తున్నాడు. లారీ ఎదురుగా వస్తోందనే హడావుడిలో అక్కడ బురద ఉండడంతో జారి కిందపడ్డాడు. వెంటనే లేవలేక లారీ ముందు చక్రాన్ని తప్పించుకున్నప్పటికీ వెనుక చక్రం కిందపడి తల నుజ్జునుజ్జు అయిపోయింది. దీంతో కోటయ్య అక్కడక్కడే మృతి చెందాడు. ఈ విషయంపై వెంటనే స్థానికులు పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ కె రామకృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు పంపించారు. లారీ కొండపి పోలీసు స్టేషన్‌లో ఉంచి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

79 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కొండపి

ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల తీసుకోవాలని పెట్లూరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ అనూష తెలిపారు. శనివారం నాడు కొండపి మండలంలోని కట్టావారిపాలెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో 79 మంది రోగులను పరీక్షించి వారి కావాల్సిన మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ బిపి, షుగర్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, వారానికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని తెలిపారు. అనంతరం గ్రామంలో ఉంటే బాలింతలు, ముసలివారిని ఇంటిఇంటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వప్న, కాంతారావు, పెట్లూరు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాపను పరీక్షలు చేస్తున్న డాక్టర్ అనూష

పరిమితి మించితే చర్యలు: డిఎస్‌పి

ప్రజాశక్తి-ముండ్లమూరు

ఆటోలలో పరిమితికి మించి జనాలు ఎక్కించటం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రైవేట్ వాహన చోదకులు పరిమితికి మించి జనాలను ఎక్కిస్తే అలాంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దర్శి డిఎస్‌పి వి నారాయణ స్వామిరెడ్డి అన్నారు. ముండ్లమూరు పోలీస్ స్టేషన్‌ను డిఎస్పీ శనివారం పరిశీలించారు. నో యాక్సిడెంట్ డే సందర్భంగా వేంపాడు ఆంజనేయస్వామి గుడి వద్ద వాహన చోదకులుకు పలు సూచనలు సలహాలను ఇచ్చారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి సంబంధించిన పత్రాలు కరెక్ట్‌గా ఉండాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని కోరారు. వాహన చోదకులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని డిఎస్‌పి కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటించకపోతే జరిమానా విధించటంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. పరిమితికి మించి జనాలను ఎక్కించుకొని వస్తున్న రెండు ఆటోలపై కేసులు నమోదు చేశారు. డిఎస్పీ వెంట ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

లోకేష్ పాదయాత్రను అడ్డుకోవటం దుర్మార్గం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను పోలీసులు అడ్డుకోవటం దుర్మార్గమని టిడిపి ఒంగోలు నియోజకవర్గ నేతలు విమర్శించారు. స్థానిక ఒంగోలు నియోజకవర్గ టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా యువనేత నారా లోకేష్‌బాబు 'యువగళం' పాదయాత్రను ఖచ్చితంగా విజయవంతం చేసి తీరుతామన్నారు. శుక్రవారం రోజు పూతలపట్టు నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్రను పోలీసులు అడ్డుకున్న తీరు, ప్రచార రథాన్ని ఆపివేయడం, మైకుల్ని ఆపడం వంటి చర్యలను వారు ఖండించారు. టిడిపి కార్యకర్తలపై దాడి చేసి పోలీసుల విధులకు ఆటంకాలు కలిగిస్తున్నారని వారిపైనే హత్యాయత్నం కేసు నమోదు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. లోకేష్‌బాబు వంద కిలోమీటర్ల పాదయాత్రకి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం భయపడిపోతుందని, పోలీసులను ఉపయోగించి పాదయాత్రని అడ్డుకోవాలని చూస్తుందని విమర్శించారు. ఇదే రీతిగా లోకేష్ బాబుకి అండగా నిలుస్తూ ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త యువగళం పాదయాత్రని విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. పోలీసులు ఇకనైనా పద్ధతి మార్చుకొని లోకేష్‌బాబు పాదయాత్రకు భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, వెంకట రామయ్య, బండారు మదన్, షేక్ కపిల్‌బాషా, చుండి శ్యామ్, మాదాసు చంద్ర పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

రూ.3.95 లక్షల విలువైన 12 వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

నగరంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎఎస్‌పి శ్రీధర్‌బాబు (క్రైం) తెలిపారు. అతని వద్ద నుంచి రూ.3.95 లక్షల విలువైన 12 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి శ్రీధర్‌బాబు వివరాలు వెల్లడించారు. ఒంగోలు నగరంలోని మర్రిచెట్ల కాలనీలో నివాసముంటున్న కె సాయి పాల్‌టెక్నిక్ పూర్తి చేశాడు. అక్కడ నుంచి హైదరాబాదు వెళ్లి కొన్ని కోర్సులు పూర్తి చేసి అక్కడ కొంతకాలం ఉద్యోగం చేసి తిరిగి ఒంగోలు వచ్చాడు. అయితే కొంతకాలంగా చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. దీనితో అతని ఆదాయం సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని తాళం వేయకుండా మరచిపోయిన వాహనాలను దొంగతనం చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి నిందితుడు పారిపోతుండటంతో అనుమానం వచ్చి అతని ప్రశ్నించగా నిందితుడు చేసిన దొంగతనాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో ఒంగోలు డిఎస్‌పి యు నాగరాజు, సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐలు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎఎస్‌పి శ్రీధర్‌బాబు

ఉరేసుకొని యువకుడి మృతి

ప్రజాశక్తి-అద్దంకి

ఇంటిలో ఉరివేసుకున్న సుబ్బారావు

కుటుంబ కలహాలకు నేపథ్యంలో యువకుడు ఇంటిలో ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. మండల పరిధిలోని అద్దంకి- మేదరమెట్ల రోడ్డులోని బారామకృష్ణాపురంలో నివాసముండే తంగిరాల సుబ్బారావు(33) బేల్దారు పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భార్యాభర్తలకు ఇటీవల గొడవలు జరిగినట్లు ఈ క్రమంలో ఆమె పుట్టింటికి వెళ్లడంతో మనస్తాపంతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. సూసైడ్ నోట్ దొరికినట్లు సమాచారం ఈ సూసైడ్ నోట్లో మృతికి అత్త, భార్యతో పాటు మరో వ్యక్తి పేరు కూడా ఉన్నట్లు సమాచారం. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కొండపి

మనస్తాపం చెంది వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొండపి మండలంలోని పెరిదేపి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ కె రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం పెరిదేపి గ్రామానికి చెందిన అంగలకుర్తి యోహాను(56) గత కొన్ని రోజుల నుంచి మనస్తాపంతో ఉంటున్నాడని, భార్య మరియమ్మ మరణించి సంవత్సరం అయిన దగ్గర నుంచి సరిగా అన్నం కూడా తినడంలేదని, పిల్లలు పిలిచినా సరిగా పలకడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. దాని కారణంగా శుక్రవారం రాత్రి 10గంటల సమయంలో ఇద్దరు అమ్మాయిలతో కలిసి ఇంటిలో పడుకున్నారని, శనివారం ఉదయం 4గంటల సమయంలో అమ్మాయిలకు మెలుకువచ్చి చూచేసరికి అక్కడే స్లాబు చువ్వకు తాడుతో ఉరివేసుకొని ఉన్నట్లు ఫిర్యాదులో తెలిపారని పేర్కొన్నారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమాస్టర్ నిమిత్తం కందుకూరుకు పంపించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువత స్కిల్స్ పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

యువత స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక నారాయణ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో శనివారం జరిగిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భరద్వాజ్ మాట్లాడుతూ యువత తమ కెరీర్‌ను ఒక పద్ధతి ప్రకారం రూపొందించుకోవాలని అప్పుడే రాణిస్తారని అన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న స్టెప్ అధికారి డి సుబ్బారావు మాట్లాడుతూ యువత అవకాశం కోసం ఎదురు చూడకుండా అవకాశం సృష్టించుకోవాలని, అప్పుడే ఎంచుకున్న లక్ష్యం చేరుకొని విజయం సాధిస్తారని అన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ ఏడుకొండలు మాట్లాడుతూ యువతలో మానసిక పరివర్తన పెరగాలని, అప్పుడే వారు విజయవంతమవుతారని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా యువజన అధికారి కమల్‌సా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆంగ్ల అధ్యాపకులు ప్రసాద్, నారాయణ జూనియర్ కాలేజీ విద్యార్థులు, నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో ఇళ్ల పరిశీలన

ప్రజాశక్తి-సంతమాగులూరు

పెరిగిన ధరలకు అనుగుణంగా జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే ఒక లక్ష 80 వేల రూపాయలు సరిపోవని, ఇంటి నిర్మాణానికి కనీసం ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఏల్చూరు గ్రామంలోని జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలు పరిశీలించారు.

క్యాలెండర్‌ను పంచుతున్న టీడీపీ నాయకులు

ఇంటింటికీ 'క్యాలెండర్'

ప్రజాశక్తి-పిట్టలవానిపాలెం

మండలంలోని సంగుపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం పార్టీ కార్యాచరణతో ఆవిష్కరించిన క్యాలెండరును గ్రామంలో ప్రతి ఇంటికీ అందించే కార్యక్రమాన్ని మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాలెండరు అవసరత గురించి వివరించారు. ఈ క్యాలండర్లో ప్రతి రోజూ ఆ రోజు యొక్క ప్రాముఖ్యతను కూడా తెలియచేసినట్లు పేర్కొన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కడియాల ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి క్యాలండర్ ఇస్తామని, ఇది ఎంతో విలువైనదని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు కమిటీ కార్యదర్శి బర్మా పీటర్ పాల్, దిలీప్, రాజారత్నం(చిలకయ్య), పౌలు, జాన్ బాబు, సంపతి, మట్లపూడి ప్రసన్న కుమారి పాల్గొన్నారు.

బుడా ఛైర్మన్‌గా మల్లికార్జునరావు

ప్రజాశక్తి-రేపల్లె

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో బుడా ఛైర్మన్ దేవినేని మల్లికార్జునరావు

బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (బౌడా) ఛైర్మన్‌గా రేపల్లె మండలం రావి అనంతవరం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావును నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన 2004-09 సంవత్సరాలలో నియోజకవర్గ శాసనసభ్యుడిగా సేవలు అందించారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

పర్చూరులో ప్రచారం నిర్వహిస్తున్న మజుందార్

పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించండి

ప్రజాశక్తి-పర్చూరు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీగడ వెంకటేశ్వరరెడ్డికి ప్రథమ ఓటు వేయాలని పర్చూరులో ఓటర్లను శనివారం కలిశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ ఆధ్వర్యంలో న్యాయవాది ఒగ్గిశెట్టి గోవిందరాజులును కలిసి ఓటును పిడిఎఫ్ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మజుందార్ మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో ప్రజా సమస్యలపై, కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై పోరాడుతున్నారని, ఎప్పటికప్పుడు సమస్యలను సభ దృష్టికి తీసుకు వెళ్లటంలో ముందున్నారని వివరించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, కె శ్రీనివాసరావు, ఎం డేవిడ్, బి చినదాసు తదితరులు పాల్గొన్నారు.

నేడు ముస్లిముల సమావేశం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఇంకొల్లు మండల ముస్లిముల సమావేశం ఆదివారం జరుపుతున్నట్లు నిర్వాహక కన్వీనర్ షేక్ అబ్దుల్ రషీద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకొల్లు రోటరీ గంగ మీటింగ్ హాలులో సాయంత్రం 4 గంటలకు జరుగుతుందన్నారు. మండలంలోని ముస్లిముల సోదరులంతా సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

హామీ పత్రాలు సరే.. స్థలమేదీ?

ఇళ్ల స్థలాలు ఇవ్వకుండానే ఇచ్చినట్లుగా నమోదు ● ప్రభుత్వం తమను మోసం చేస్తోందని ప్రజల ఆగ్రహం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రభుత్వం నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పేరుతో నివేశన స్థలాలు కొనుగోలు చేసి అందించింది. దీనిలో భాగంగా రెండో విడతగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో లిస్టులు సిద్ధం చేసి ఉంచారు. కానీ వారికి రెండేళ్లు గడిచినా స్థలాలు మాత్రం అప్పగించలేదు. ప్రతి ఏటా అర్హులైన పేదలకు నివేశన స్థలాలు అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఆ దిశగా ఎక్కడా అమలు జరగడం లేదు. ముందుగా ఇచ్చిన స్థలంలోనే 50 శాతం కూడా ఇళ్లు నిర్మించలేదు. ప్రభుత్వం భూములు కొనుగోలు చేసి గుర్తించిన అర్హులైన లబ్ధిదారులకు అందించాల్సి ఉంది. ఇప్పటికే భూములు కొనుగోలు చేసి కొందరు పేదలకు అందించింది. మరోమారు భూములు కొనుగోలు చేస్తున్న దాఖలాలేవీ కనిపించడం లేదు. మండల వ్యాప్తంగా రెండో విడతగా 808 మంది లబ్ధిదారులను అధికారులు గుర్తించారు. వీరందరికీ స్థలాలు ఇచ్చినట్లుగా అధికారులు మూడో ఏట సంక్షేమ బావుటా అందించిన పత్రంలో రూ.2 లక్షల విలువైన స్థలం ఇచ్చినట్లు లబ్ధిదారుల జాబితాలో చేర్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గడప గడపకూ కార్యక్రమంలో ఇప్పటి వరకు ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధి జాబితాలో కూడా ఎంపిక చేసిన లబ్ధిదారులకు స్థలాలు పొందినట్లుగా ఉండటం గమనార్హం. స్థలాలు ఇవ్వకుండానే ఇచ్చినట్లుగా నమోదు చేసి ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉండగా జిల్లా విభజనకు ముందు తయారు చేసిన జాబితాలను నూతన జిల్లాలకు అందుబాటులో లేవని మరోమారు సిద్ధం చేసి పంపించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది.

భట్టిప్రోలు జగనన్న కాలనీ

కోర్టు పెండింగ్‌లో 104 మంది పట్టాలు

ప్రభుత్వం భట్టిప్రోలులో అందించిన నివేశన స్థలాలలో 104 మంది ఓసి వర్గాలకు చెందిన పట్టాల భూములు కోర్టు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ స్థలాలకు చెందిన ఓ కౌలు రైతు కోర్టును ఆశ్రయించడంతో లబ్ధిదారులకు దక్కకుండా పోయాయి. దీంతో ఓసీ లబ్ధిదారులకు ఇచ్చిన హామీ పత్రాలు పెట్టెలో దాచుకోవటం తప్ప ఏమీ చెయ్యలేని పరిస్థితి నెలకొంది. ఈ కోర్టు సమస్య ఎప్పటికి తీరుతుంది? మాకెప్పుడు పట్టాలు ఇస్తారు అని లబ్ధిదారులు ఆశగా ఎదురు చూస్తున్నారు. సిద్ధం చేసిన జాబితా ప్రకారం వెంటనే స్థలాలు కొనుగోలు చేసి అందించాలని డిమాండ్ చేస్తున్నారు.



లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ పత్రం

నేడు పిడిఎఫ్ అభ్యర్థుల సంఘీభావ సభ

ప్రజాశక్తి-చీమకుర్తి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఈ నెల 5న ఆదివారం ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో జరిగే సంఘీభావ సభను జయప్రదం చేయాలని యూటిఎఫ్ మండల అధ్యక్ష్య కార్యదర్శులు ఎస్‌కె అక్బర్, చలువాది శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు కోరారు. శనివారం స్థానిక దాచూరి రామిరెడ్డి భవనంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను విజయవంతం చేయాలని, మండలం నుంచి ఎక్కువ మంది ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. ఆదివారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

బతుకు భారమై.. పిల్లల ఛీత్కారానికి గురై..

కోట్లు సంపాదించినా తప్పని యాచకత్వం.. ఇది ఓ తండ్రి దీన గాథ

ప్రజాశక్తి-పంగులూరు

అతను మంచి వ్యాపారవేత్త. కోట్లాది రూపాయలు సంపాదించి కుటుంబాన్ని అగ్రభాగాన నిలిపాడు. ఆడపిల్లల్ని కోటీశ్వరులకు ఇచ్చి పెళ్లిళ్లు చేశాడు. కొడుకుకు లక్షలాది రూపాయల జీతం సంపాదించే ఉద్యోగం వచ్చేలా కృషి చేశాడు. అయినా అతనికి ఇంట్లో ఉండే అవకాశం లేకుండాపోయింది. వృద్ధాప్యంలో అక్కున చేర్చుకుని సపర్యలు చేయాల్సిన పిల్లలు ఆయన్ని విస్మరించారు. తాత ఒడిలో అల్లారుముద్దుగా పెరిగిన మనవళ్లు, మనవరాళ్లు సయితం ఆయనను ఛీత్కరించారు. కనీసం ఇంట్లో నివసించడానికి గాని, ఊళ్లో ఉండటానికి కానీ అతనికి అవకాశం లేకుండా పోయింది. బంధువుల వైపు నుంచి కానీ, కుటుంబ సభ్యుల వైపు నుంచి గాని, ఎలాంటి సహకారం లేకపోవడంతో వీధిన పడి అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాలిగాయం వలన, నడవలేని పరిస్థితిలో మూడు చక్రాల బండిని తన వాహనంగా చేసుకొని అన్ని అందులోనే నిర్వహించుకుంటూ, దేశాటన చేస్తూ అమ్మ దానం చేయండి.. అయ్యా దానం చేయండి.. అంటూ ఊరూరా తిరుగుతున్నాడు. అతనే తెనాలి పట్టణానికి చెందిన భవనం గోపిరెడ్డి. గోపిరెడ్డి తెనాలి పట్టణంలో మార్కెట్లో ఒక కిరాణా షాపు నిర్వహిస్తూ ఉండేవాడు. ఈ షాపు ద్వారా కోట్లాది రూపాయలు ఆస్తులు సంపాదించాడు. మంచి ఇల్లు కట్టుకున్నాడు. సంసారం మూడు పూవులు-ఆరు కాయలుగా సాగుతూ వస్తోంది. ఆయనకున్న ముగ్గురు కుమార్తెలు, కుమారుడికి పెళ్లిళ్లు చేశాడు. కుమార్తెలు ముగ్గురినీ కోటీశ్వరులకు ఇచ్చి పెళ్లిళ్లు చేశాడు. ఒక అమ్మాయిని తెనాలి, మరో అమ్మాయిని గుంటూరు, మూడో అమ్మాయిని నెల్లూరుకు ఇచ్చి పెళ్లి చేశాడు. నలుగురు పిల్లలకు ఒక్కొక్కరికి ఇద్దరు చొప్పున 8 మంది మనవళ్లు, మనుమరాళ్లు పుట్టారు. కుమారుడికి నెలకు లక్షల రూపాయలు జీతం వచ్చే ఉద్యోగం వచ్చింది. గోవాలో ఉద్యోగం చేస్తున్నాడు. కుటుంబం మొత్తం సజావుగా సాగుతోంది. ఇంతలో గోపిరెడ్డి భార్య చనిపోయింది. దీంతో గోపిరెడ్డి ఒంటరివాడయ్యాడు. అక్కడ నుంచి గోపిరెడ్డి జీవితం మలుపు తిరిగింది. అదే సమయంలో కరోనా ప్రబలడంతో పిల్లలపైనే ఆధారపడాల్సి వచ్చింది. వనమూలికల కోసం నల్లమల అడవులకు వెళ్లి గాలిస్తుండగా కాలికి ఏదో గుచ్చుకొని కొద్ది రోజుల్లోనే సెప్టిక్ అయ్యి కాలు ప్రమాద స్థాయికి చేరింది. విజయవాడలో కాలికి శస్త్రచికిత్స చేయించుకోగా, అక్కడ కాలికి ఉన్న ఐదు వేళ్లూ తొలగించారు. దీంతో వ్యాపారం చేయలేక కుమార్తెలను ఆశ్రయించాడు. కాలి గాయంతో ఏ పనీ చేయలేక ఇంట్లో ఉంటున్న తాతను మనవళ్లు, మనుమరాళు ఛీత్కరించారు. నీవు మా ఇంట్లో ఉండటానికి వీల్లేదు, ఎక్కడికైనా వెళ్లిపో అంటూ పోరు పెట్టుకున్నారు. రక్తం పంచుకొని పుట్టిన పిల్లలు, తన ఒడిలో అల్లారుముద్దుగా పెరిగిన మనవళ్లు, మనుమరాళ్లు పట్టించుకోకపోవడంతో, బ్రతుకు భారమై బయటకు వచ్చాడు. వృద్ధాప్యం వలన వచ్చిన అనారోగ్యం, నడిచేందుకు కాలు సహకరించకపోవడం వలన, తనకు భిక్షాటనే మార్గమని భావించాడు. నడవలేని స్థితిలో ఉన్న గోపిరెడ్డి ఎక్సెల్ బండిని మూడు చక్రాల బండిగా మార్చుకొని దానికి పైకప్పు, వెనక ఆనుకోవడానికి సపోర్టుగా ఉండే విధంగా ఇనుప రేకును ఏర్పాటు చేయించుకున్నాడు. బండికి ఒక మైకు ఏర్పాటు చేసుకొని, గ్రామాలు తిరుగుతూ అమ్మ దానం చేయండి, అయ్యా దానం చేయండి అంటూ మైకులో చెప్పుకుంటూ ఊరురూ తిరుగుతున్నాడు. దాతలు ఇచ్చే డబ్బుతో ఆ ఎక్సెల్ బండికి ఆయిల్, తను తిండికి జరుపుకుంటున్నారని ఆవేదనతో తెలిపారు. తెనాలిలో ఉన్న తన స్నేహితులను అప్పుడప్పుడు కలిసి వస్తుంటానని చెప్పాడు. కోట్లాది రూపాయలు సంపాదించినా, నేడు తిండి కోసం అడుక్కునే పరిస్థితి దాపురించిందని కంట నీరు పెట్టుకున్నారు. వృద్ధాప్య పింఛన్ కోసం ప్రభుత్వానికి ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా ఫలితం లేకపోయిందని, పింఛన్ వస్తే యాచకత్వం మానుకుంటానని, ప్రభుత్వం దయతలిచి తనకు పింఛన్ మంజూరు చేయాలని ఆయన కోరుతున్నారు.

మూడు చక్రాల బండిపై యాచిస్తున్న భవనం గోపిరెడ్డి

మాట్లాడుతున్న మంత్రి సురేష్

విద్యావ్యవస్థలో సమూల మార్పులు

మంత్రి సురేష్

ప్రజాశక్తి-పుల్లలచెరువు

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారని.. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేటుకు దీటుగా నేడు తీర్చిదిద్దబడ్డాయనిరాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. శనివారం పుల్లలచెరువు మండలంలోని పెద్ద పిఆర్‌సి తాండాలో వైసీపీ మండల కన్వీనర్ బోగోలు వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి సురేష్ ప్రతి గడపకూ వెళ్లి ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బివి సుబ్బారెడ్డి, ఎంపిపి మందా లాజరు, జడ్పిటిసి వాగ్యా నాయక్, యండ్రపల్లి సర్పంచ్ బద్దు నాయక్, డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్, ఎంపిడివో రాజ్యలక్ష్మి, తహశిల్దార్ దాసు పాల్గొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఒకటో పారిశుధ్య డివిజన్‌లో శనివారం ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి మాట్లాడారు. కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలంటే.. నిష్పక్షపాతంగా పోరాడే వారిని ఎంఎల్‌సిలుగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, నగర వర్కింగ్ సెక్రటరీ శ్రీరామ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

31వ డివిజన్‌లో 'గడపగడపకూ..'

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మాట్లాడుతున్న బాలినేని

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నగరంలోని 31వ డివిజన్ పరిధిలోని విజయ నగర్ కాలనీ, మోడల్ హౌగ్ ప్రాంతాలలో జరిగింది. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా..? లేదా..? అని ఆరా తీశారు. వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారితో మాట్లాడి వారి స్పందనను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, స్థానిక కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి, వైసిపి నాయకులు తన్నీరు నాగేశ్వరరావు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ద్వారా డివిజన్‌లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

మాస్టర్‌ప్లాన్ తయారీ పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి (ఒడా) పరిధిలోని అన్నీ మున్సిపాలిటీలలో మాస్టర్‌ప్లాన్‌ల తయారి పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ అథారిటి అధికారులను ఆదేశించారు. ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ రెండవ సాధారణ సమావేశం శనివారం సంస్థ కార్యాలయంలో ఒడా చైర్మన్ శింగరాజు మీనాకుమారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఒడా సభ్యుని హెూదాలో కలెక్టర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల పరిధిలో జారి చేసే భవన నిర్మాణ అనుమతులను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఆన్‌లైన్ అనుమతులు జారి చేసేందుకు సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను పైలట్ ప్రాజెక్టుగా వినియోగంలోకి తీసుకు రావాలని చెప్పారు. నర్సాపురం, మల్లేశ్వరపురం, యరజర్ల, వెంగముక్కపాలెం ప్రాంతాలలో జగనన్న కాలనీలు-పేదలందరికి ఇళ్లు పథకంలో ఎంపిక చేసిన లే అవుట్లను అన్నీ మౌళిక వసతులతో అభివృద్ధి చేయాలని సూచించారు. ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో 819 లే అవుట్లను గుర్తించామని, వాటిలో 443 లే అవుట్లు అనధికారికంగా నిషేధిత సర్వే నెంబర్లలో ఉన్నాయని

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. వాటి మీద చర్యలు తీసుకోవలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని మామిడిపాలెం ఒకటో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు చెరువు కట్టను అభివృద్ధి చేసి దాని పరిసరాల్లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, యోగా ప్లాట్ ఫాం ఒడా నిధులతో ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రెండో సమ్మర్ స్టోరేజి ట్యాంకు మీద వాకింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్ అభివృద్ధి చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కూడా నిర్ణయించారు. సమావేశంలో ఒడా వైస్ చైర్మన్ పిడతల నిరంజన్‌రెడ్డి, సభ్యులుగా ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కస్తూరిబాలో ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి-దొనకొండ

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొంతమంది బాలికలు అస్వస్థతకు గురికావడంతో శనివారం జిల్లా కేంద్రం నుండి ఫుడ్ సేఫ్టీ అధికారి నరసింహులు.. తన సిబ్బందితో విద్యాలయాన్ని శనివారం తనిఖీ చేశారు. ఈ విద్యాలయానికి చెందిన 14 మంది బాలికలు ఈ నెల 2న రాత్రి వాంతులై.. స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. అందుకు స్పందించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు విద్యాలయంలోని స్టోర్ రూమ్‌ను, వంట గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. వంట గది నిర్వాహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వంట వారితో మాట్లాడుతూ భోజనం తయారు చేసే ముందు పాత్రలు సబ్బుతో కడిగి వంట చేసేలా నిబంధనలు పాటించాలని వారికి సూచించారు. అనంతరం సరుకులు నిల్వ ఉండే స్టోర్ రూమ్‌లో స్టాకులోని ప్రతి వస్తువును పరిశీలించి, సరుకుల ప్యాకెట్లపైన గడువు తేదీని పరిశీలించారు. విద్యాలయ ప్రత్యేకాధికారి అరుణ, సిబ్బందితో సమావేశమై మీరు భోజనం పిల్లలకు వడ్డించే ముందు నిర్లక్ష్యం వహిస్తే ఫుడ్ పాయిజన్ అవుతుందని, దానికి మీరే బాధ్యత వహించాలన్నారు. అసలు 2వ తేది రాత్రి బాలికలు ఎటువంటి భోజనం తిన్నారో.. ఎన్నిసార్లు వాంతులు చేసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సిబ్బందితో విచారణ చేపట్టి.. వారితో స్టేట్‌మెంట్ రికార్డు చేయించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ విద్యాలయంలో మేము ఇక్కడికి వచ్చే

వంట గదిని పరిశీలిస్తున్న అధికారులు

ముందుగా మార్కాపురం ఏరియా వైద్యశాలకు వెళ్ళి అస్వస్థతకు గురైన విద్యార్థినులకు ఎటువంటి వైద్యం అందించారో అక్కడ డాక్టర్లను అడిగి తెలుసుకున్నామన్నారు. ఎంపీడీఓ వసంతరావునాయక్, ఎంఈఓ సాంబశివరావు, మండల అధ్యక్షురాలు ఉషామురళీ, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుని పిల్లలతో పాటు భోజనం చేశారు. దొనకొండ పీహెచ్‌సీ వైద్యాధికారిణి యం.సునీత ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ ఇన్యాసమ్మ, హెచ్ఈఓ కాటే చంద్రశేఖరబాబు, సూపర్‌వైజర్ కెవిఆర్ఆర్ ప్రభావతిదేవి, ఎంఎల్‌హెచ్‌పీ రూతు, ఏఎన్ఎం లీలాబాయి, పాఠశాల ఏఎన్ఎం కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

'పశు' ఆరోగ్యసేవ వాహనం ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

డాక్టర్ వైఎస్ఆర్ పశుసంవర్ధక ఆరోగ్యసేవా వాహనాన్ని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి శనివారం ప్రారంభించారు. స్థానిక రంగారాయుడు చెరువు వద్ద ఉన్న పశు సంవర్ధకశాఖ కార్యాలయం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1962కు ఫోన్ చేస్తే వెంటనే రైతుల ఇంటివద్దకే వెటర్నటి డాక్టర్, ల్యాబ్ టెక్నిషియన్ వాహనంలో చేరుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ జెడి బేబిరాణి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, వైసిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కటారి శంకర్, వైసిపి నాయకులు రాయిని వెంకట్రావు పాల్గొన్నారు.

వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలినేని

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-ఒంగోలు

చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉంటే క్యాన్సర్‌ను దూరంగా ఉంచొచ్చని రిమ్స్ సూపరింటెండెంట్ భగవాన్‌నాయక్ పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా ఒంగోలు జిజిహెచ్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో గైనకాలజీ విభాగ ఇన్‌ఛార్జి డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బాలాజీనాయక్, గైనకాలజీ డాక్టర్లు స్వరాజ్యలక్ష్మి, ప్రణవి, విజయకుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గైనకాలజీ విభాగం ఇన్‌ఛార్జి డాక్టర్ శ్రీదేవి

వాగును ఆక్రమించి కాంక్రీట్ పనులు చేపడుతున్న రియల్టర్లు

అనుమతి లేకుండా చప్టా నిర్మాణం

పనులు నిలిపేసిన అధికారులు

ప్రజాశక్తి-వెలిగండ్ల

స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదురుగా పంచాయతీరాజ్ వసతిగహం పక్కన ఉన్న స్థలాన్ని కొంతమంది వ్యాపారస్తులు కొనుగోలు చేసి.. ఆ స్థలంలో వెంచర్లు వేయటానికి సిద్ధమయ్యారు. కానీ ఆ స్థలంలో వెళ్లటానికి సరైన దారి లేకపోవడంతో స్థలానికి ముందు వైపున ఉన్న 346 సర్వే నెంబరు వాగు పోరంబోకు భూమిని ఆక్రమించారు. వాగుకు దక్షిణం వైపున పొలాలలో నుండి ప్రభుత్వ అధికారుల ఎలాంటి అనుమతి తీసుకోకుండా చప్టా నిర్మించడానికి సన్నద్ధమయ్యారు. ఈ విషయమై స్థానికులు తహశీల్దార్ నాగార్జున్‌రెడ్డికి ఫిర్యాదు చేయడంతో నిర్మాణపనులను నిలిపివేశారు. మళ్లీ శుక్రవారం నాడు తిరిగి పనులు ప్రారంభిస్తుండటంతో కొందరి ఫిర్యాదుతో మరలా అధికారులు వచ్చి.. నిలిపివేశారు.

మిర్చి కోత కూలీలకు అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎస్పీ మల్లికగర్గ్ ఉత్తర్వుల మేరకు 'నోయాక్సిడెంట్ డే' సందర్భంగా శనివారం యర్రగొండపాలెం పరిధిలో ఆటో ప్రమాదాల నివారణపై కూలీలకు, ఆటోడ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ జి.కోటయ్య మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు కక్కుర్తిపడి.. ఎక్కువమంది కూలీలను ఎక్కించుకోకూడదని చెప్పారు. ఎక్కువ మంది కూలీలతో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న ఆటోలపై కేసులు నమోదు చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సమాచారం ఆన్‌లైన్ చేయాలి: ఎంఇఒ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రతి ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం తప్పకుండా పూర్వ ప్రాథమిక విద్యార్థుల సమాచారాన్ని ఆన్‌లైన్ చేయాలని ఎంఇఒ పి.ఆంజనేయులు ఆదేశించారు. మండలంలోని అన్ని ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం ఎంఇఒ పి.ఆంజనేయులు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సిఆర్‌పి టి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఎంఈఓ పి ఆంజనేయులు యర్రగొండపాలెంలోని గురుకుల బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

లోకేష్ పాదయాత్రను ఆపలేరు..

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్ని అడ్డంకులు సష్టించినా సరే లోకేష్ పాదయాత్రని ఆపలేరని తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. శనివారం యర్రగొండపాలెం లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో టిడిపి నాయకులు చిట్యేల వెంగళరెడ్డి, మంత్రు నాయక్, చెవుల అంజయ్య, కొత్తమాసు సుబ్రమణ్యం, కంచర్ల సత్యనారాయణ గౌడ్, వెంకటరావు గౌడ్, చెన్న వీరయ్య, షేక్ మస్తాన్‌వలి, కందుల నారాయణరెడ్డి, కిశోర్ , సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

రాచర్ల మండలం, అనుమలవీడు గ్రామం షారోన్ మిషన్ చర్చి మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి వైసిపి నాయకులు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాస్టర్ బండి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -శింగరాయకొండ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

శింగరాయకొండలో ఈనెల 12న ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న 10వ తరగతి టాలెంట్ టెస్ట్ (ప్రజ్ఞా వికాస్) పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. పూర్తి వివరాల కోసం 8143315101 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా సహా య కార్యదర్శి జె.కేశవరాజు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు హరేరామ్, ఎస్ఎఫ్ఐ నేత శ్రీహర్ష పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణతో ప్రాణాలకు రక్షణ

ప్రజాశక్తి-టంగుటూరు

హెల్మెట్ ధరించి ప్రయాణించడం వల్ల ద్విచక్ర వాహనదారుల మరణాలను ఖచ్చితంగా నివారించవచ్చని టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా అన్నారు. శనివారం స్థానిక టోల్‌ప్లాజా సమీపంలో నోయాక్సిడెంట్ డే కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర, ఇతర వాహనదారులను ఆపి ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పి.ఏడుకొండలు, టి.వేణు, బి.శ్రీనివాస్, చంద్ర పాల్గొన్నారు.

జగన్ పతనం మొదలైంది: టిడిపి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

రాష్ట్రంలో జగన్ పతనం మొదలైందని, అరాచక పాలన నడుస్తోందని తెలుగుదేశం పార్టీ హనుమంతునిపాడు మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామపంచాయతీలో 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం పార్టీ గ్రామ అధ్యక్షుడు కుందురు బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అరుణ దశరథ, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, మురహరి నర్సయ్య, గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, కూడాలి రోశయ్య పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లు త్వరగా కట్టుకోవాలి: ఎంపిపి

ప్రజాశక్తి-దరిశి

లబ్ధిదారులు జగనన్న ఇళ్లు త్వరగా కట్టుకోవాలని తాళ్లూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మాధవరం గ్రామంలో శనివారం ఇఒఆర్‌డి ప్రసన్న అధ్యక్షతన జగనన్న ఇళ్లపై లబ్ధిదారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న ఇళ్లు త్వరగా నిర్మించుకుంటే వెంటనే బిల్లులు పడతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు నుసుం రమణారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

ప్రజాశక్తి-దరిశి

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని తాళ్ళూరు ఎంఇఒ సుబ్బయ్య అన్నారు. తాళ్లూరు కస్తూరిబా గాంధీ విద్యాలయంలో దళిత బహుజన రిసోర్స్‌సెంటర్ జిల్లా కోఆర్డినేటరు దార్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గత నెల 26న క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలిచిపొందిన వారికి పాఠశాలలో బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుజిత, డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

క్యాన్సర్ పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ అశోక్‌బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక జార్జి ఫార్మసీ కళాశాల నందు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సునీత పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి: సిఐ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మార్కాపురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎం.భీమానాయక్ తెలిపారు. స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు శనివారం క్రీడా దినోత్సవంను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిఐ భీమానాయక్ పతకావిష్కరణ చేసి.. క్రీడా జ్యోతిని వెలిగించి.. పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.శ్రీనివాస్ రావు, డీన్ శ్రీనివాసులు, పాల్గొన్నారు.

సాగర్ నీరు మళ్లింపు పనులు

15 రోజుల్లో ప్రారంభం

- నాలుగు దశాబ్దాల పొదిలి ప్రజల కల నెరవేరనుంది
- ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మరో 15 రోజుల్లో పొదిలి పెద్ద చెరువుకు సాగర్ నీటిని మళ్లించేందుకు ఉద్దేశించిన పథకం పనులు ప్రారంభం కానున్నట్లు మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం స్థానిక సాయి బాలాజీ కళ్యాణ మండపంలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్‌లు, వాలంటీర్ల సమీక్షా సమావేశం నగర పంచాయతీ అధ్యక్షురాలు ఎస్‌కె నూర్జహాన్ బేగం ఆధ్వర్యంలో నగర సచివాలయ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ సుమారు నాలుగు దశాబ్దాలుగా 1978 నుండి పొదిలి ప్రజలకు సాగర్ నీటిని మళ్లించేందుకు ఎందరు ప్రయత్నించినా సాధ్యం కాలేదని, గత ఎన్నికలకు ముందు 2018 ఫిబ్రవరి 27న పాదయాత్ర సందర్భంగా పొదిలిలో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పొదిలి పట్టణానికి రూ.7.30 కోట్లతో నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. వాటితో నగర పంచాయతీలో ఇంటింటికి కుళాయి వసతి కల్పించనున్నట్లు వివరించారు. గత ఎన్నికల సందర్భంగా పొదిలి ప్రజలు తమకు నీటి వసతి కల్పించాలని కోరుతూ చేసిన ప్లకార్డుల ప్రదర్శన తనను కదిలించిందన్నారు. మీ ఆశయాలు నెరవేరబోతున్నాయని మూడవ విడతలో మరో రూ.110 కోట్లతో రామతీర్థం జలాశయం నుండి పొదిలి పట్టణానికి తాగునీటి సరఫరాలకు నిధులు విడుదల చేయించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపిపి కోవెలకుంట్ల నరసింహారావు, మాజీ మండల కన్వీనర్ జి శ్రీను పాల్గొన్నారు.

తెలుగుజాతి కళాసంపద కనుమరుగవుతోంది

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కళామిత్ర మండలి జాతీయ అధ్యక్షులు అంకమ్మరావు

మాట్లాడుతున్న అంకమ్మరావు

ఒకప్పుడు ఉన్నత స్థితిలో ఉన్న సాహిత్యం అథమస్థాయికి దిగజారి.. తెలుగుజాతి కళాసంపద కనపడకుండా కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని కళామిత్ర మండలి(తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం (భారతీయ భాషా సంస్థ, మైసూరు), ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సంయుక్త నిర్వహణలో 'ప్రాచీన తెలుగు సాహిత్యం: చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దక్పథాలు' అనే అంశంపై 2023, ఫిబ్రవరి 2, 3, 4 తేదీలలో రాజమహేంద్రవరంలో మూడు రోజుల జాతీయ సదస్సును ఘనంగా నిర్వహించారు. సదస్సులో భాగంగా మూడవ రోజు శనివారం ఉదయం జరిగిన సమావేశానికి అంకమ్మరావు అధ్యక్షత వహించి 'సాహిత్య చరిత్రలో క్షీణయుగం–సామాజిక పరిస్థితులు' అనే అంశంపై పత్ర సమర్పణ చేశారు. కార్యక్రమంలో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్కుమార్, సదస్సు కన్వీనర్ తరపట్ల సత్యనారాయణ, సగిలి సుధారాణి పాల్గొన్నారు.

అలాంటి నాయకులతో నష్టమే..

ప్రజాశక్తి-టంగుటూరు

వైసిపి కొండపి ఇన్‌ఛార్జి అశోక్‌బాబు

మహిళతో మాట్లాడుతున్న వరికూటి

పదవిని ఆదాయవనరుగా చూసే నాయకులతో ప్రజలకు నష్టమే అధికమని వైసీపీ కొండపి నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక కొండపి రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో మండలంలోని వైసీపీ గహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లకు ప్రభుత్వ పథకాల అమలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ ప్రేమతో ఇష్టపడి పని చేసే వారికే ప్రజాసేవ విలువ తెలుస్తుందని, పదవిని ఆదాయ వనరుగా చూసే నాయకులకు ఆ విలువ అర్థం కాదని విమర్శించారు. గృహ సారథిగా అవకాశం వచ్చింది కదా అని కన్వీనర్లు, వాలంటీర్లను సమన్వయం చేసుకోకుండా వారితో తగాదాలు పెట్టుకుని ఇప్పుడు మాకున్న గ్రూపులు కాకుండా మరో 10 గ్రూపులు చేయవద్దని హితవు పలికారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి హరిబాబును గహ సారుథులు, సచివాలయాల సంయుక్త కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, వైసీపీ నాయకులు మల్లవరపు రాఘవరెడ్డి, కుందం హనుమారెడ్డి, ఉప్పలపాటి రామరాజు, దామచర్ల అనిల్ ఉప్పలపాటి శివ రామరాజు, బిళ్ళా ఝాన్సీ రాణి, తక్కెళ్ళపాటి సుధాకర్, మన్నం వెంకయ్య పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ ఫలాలు

జరుగుమల్లి: సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందించాలని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మండలంలోని నందనవనం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి శనివారం అశోక్‌బాబు హాజరయ్యారు. తొలుత గ్రామంలో నిర్మాణంలో వున్న సచివాలయ భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ పి.రాయకృష్ణ, ఆర్‌డబ్లుయస్ ఏఈ పి.రమేష్, నందనవనం సింగిల్ విండో అధ్యక్షుడు కొమ్మాలపాటి మధు, వైసిపి నాయకులు స్వర్ణ హరిబాబు, కసుకుర్తి బద్రి పాల్గొన్నారు.

శింగరాయకొండ: గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు జనంతో కలిసి అందరూ పరిష్కారం చేయాలని వైసిపి కొండపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. శనివారం నాడు శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగో సచివాలయం దగ్గర గహ మిత్ర నివాసానికి వెళ్లారు. అక్కడ వాలంటీర్లు ఆ ప్రాంత జనంతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎస్ కే పటేల్ ,షేక్ సలీం భాష, షేక్ సలీం, పఠాన్, రియాజ్, రాజు, వెంకటేశ్వర రెడ్డి, సచివాలయం మండల కన్వీనర్ తన్నీరు సుబ్బారావు పాల్గొన్నారు.

పాఠశాల అభివద్ధికి అండగా ఉంటా..

శింగరాయకొండ మండలం కలికివాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివద్ధికి అండగా ఉంటానని కొండేపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వరికూటి అశోక్‌బాబు అన్నారు. శనివారం నాడు కలికివాయి గ్రామంలోని పాఠశాలను పరిశీలించారు. కార్యక్రమంలో వరికూటి లక్ష్మి, సర్పంచ్ చిడిపోతు వెంకటరత్నం, ఎంపిటిసి ఉల్చి అరుణ పాల్గొన్నారు.

జీర్ణోద్ధరణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-పెద్దారవీడు

ఆలయంలో మంత్రి సురేష్

మండలంలోని రాజంపల్లి గ్రామంలోని తిరుమల నాథస్వామి ఆలయ రెనోవేషన్(జీర్ణోద్ధరణ) పనుల పరిశీలన కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ శనివారం ప్రత్యేక పూజలు చేసి.. తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ పాలిరెడ్డి కష్ణారెడ్డి, జడ్‌పిటిసి ఏరువ చలమారెడ్డి, ఎంపిపి బెజవాడ పెద్ద గురవయ్య, ఆలయ చైర్మన్ దుద్దెల వెంకటరెడ్డి, ఆలయ ఇఓ చెన్న కేశవరెడ్డి, సర్పంచ్‌లు చిన్నోడు, అవుయ్యాయాదవ్, పొందుగుల వెంకటరెడ్డి, రామాంజనేయలురెడ్డి, సుబ్బయ్య, నాగరాజు పాల్గొన్నారు.

పనులలో నాణ్యత పెంచాలి

ప్రజాశక్తి-దరిశి

పనులలో నాణ్యత పెంచాలని నగర పంచాయతీ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య అన్నారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన దరిశి ప్రభుత్వ వైద్యశాల వద్ద సైడుకాలువను ఆయన పరిశీలించారు. పనులు నాణ్యతగా చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ మహేష్, ఎఇలు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వసూలు చేయాలి: ఇఒఆర్‌డి

ప్రజాశక్తి-దరిశి

పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాలలో ఇంటి పన్నులు వసూలు చేయాలని ఇఒఆర్‌డి గుత్తా శోభన్‌బాబు అన్నారు. శనివారం ఎన్‌జిఒ కార్యాలయంలో పంచాయితీ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మార్చి 31నాటికి పన్నులు వసూలు చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వివాదాస్పద భూమిని పరిరక్షించాలి: ఎంపిపి

ప్రజాశక్తి-మర్రిపూడి

మండల కేంద్రమైన మర్రిపూడిలో వివాదస్పదంగా మారిన సర్వేనెంబరు 990/1 లోని 329 ఎకరాల పశువుల మేత భూమిని పరిరక్షించాల్సి బాధ్యత రెవిన్యూ అధికారులపై ఉందని ఎంపిపి వాకా వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చేందుకు అన్ని రకాలుగా పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు వివాదాస్పద భూమిని అక్రమంగా కొనుగోలు చేసిన వారికి పాసుపుస్తకాలు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. సున్నితమైన ఈ విషయంలో ఆచితూచి వ్యవహరించకపోతే శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశముందని హెచ్చరించారు. అర్హులైన వారసులను గుర్తించి పాసుపుస్తకాలు ఇవ్వాలని లేకుంటే 145 సెక్షన్ విధించి అక్రమణదారులను బయటకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎఇ రవికుమార్, ఎంపిఒ వెంకట్రావు, ఎంపిడిఒ ఎన్.సుదీప, జడ్‌పిటిసి మాకినేని సుధారాణి వెంకట్రావు పాల్గొన్నారు.

పంట నమోదుపై క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజాశక్తి-టంగుటూరు

2022–23 రబీ వ్యవసాయ సీజన్ కు సంబంధించి పంట నమోదు కార్యక్రమంలో భాగంగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. శనివారం మండలంలోని పొందూరు, మర్లపాడు, కందులూరు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి జి స్వర్ణలత, తహశీల్దార్ కె చిరంజీవి, క్షేత్రస్థాయి సిబ్బంది పర్యటించారు. ఆయా సర్వే నెంబర్లలోని రైతుల పేర్లు, పంట సాగు వివరాలను క్షేత్రస్థాయిలో క్రాస్ చెక్ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

'ఆలయ' చైర్మన్‌గా యక్కలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-పొదిలి

స్థానిక శ్రీపార్వతీ సమేత నిర్మామహేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్‌గా యక్కలి శేషగిరిరావు ఎన్నికయిన సందర్భంగా శనివారం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి సమక్షంలో నూతన కార్యవర్గంతో కందుకూరు ఇన్‌స్పెక్టర్ కె సత్యనారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన కమిటీ చైర్మన్‌గా యక్కలి శేషగిరిరావును సభ్యులు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కోలగట్ల అంజిరెడ్డి, గొలమారి నాగమణి, పులుకూరి నాగేశ్వరరావు, మునగాల వెంకటలక్ష్మి సుజాత, పావులూరి నాగమణి, గంజి సుబ్బారావు, అర్చకులు సుబ్బనర్సయ్య, ఆలయ కార్యనిర్వహణాధికారి బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా డ్రైనేజీ సమస్య

చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే ప్రధాన నాలుగు రోడ్ల కూడలి అయిన భవానీ సెంటర్ చెక్‌పోస్ట్ వద్ద మురుగునీటి సమస్య గత పది సంవత్సరాలుగా ఉంది. ప్రజలు స్థానికంగా అధికారులకు సమస్యను పరిష్కరించాలని అర్జీలు అందజేసినప్పటికీ సమస్యను పరిష్కరించే నాథుడే కరువయ్యారు. సమస్యపై అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయమని పట్టణ అభివృద్ధి కమిటీ నాయకులు మన్నం త్రిమూర్తులు పేర్కొన్నారు. ఇంత మురుగునీరు నిలవడానికి ప్రధానంగా ఈ ప్రాంతంలో ఎక్కువగా చికెన్, మటన్, ఫిష్ దుకాణాల యజమానులు వాటి వ్యర్థాలను డ్రైనేజీలోకి వేయడమే కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. వ్యర్థాలను డ్రైనేజీలోకి వేయకుండా పురపాలక సంఘ అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. డ్రైనేజీ మురుగునీరు పారుదల అయ్యే విధంగా చూడాల్సిన అవసరం ఉంది. ఈ కూడలిలో రద్దీ ఎక్కువ. నామ్ రోడ్డు కడప, కర్నూలు, చీరాల, గుంటూరు జంక్షన్‌గా వుంది. ఇదే జంక్షన్లో రోడ్డుకు ఇరువైపులా నిత్యం రద్దీగా ఉండే పురాతన ప్రసిద్ధమైన వేయి స్తంభాల గుడి, వినాయకుని దేవ స్థానాలు ఉన్నాయి. ఈ జంక్షన్‌లో మూల మలుపు ఉండడం, దానికి తోడు ఈ డ్రైనేజీ సమస్య అత్యంత ప్రమాదకరంగా ఉండడంతో ఈ ప్రాంతంలో ఎక్కువగా ట్రాఫిక్ సమస్య కూడా ఉత్పన్నమవుతోంది. సుమారు నాలుగు అడుగుల లోతు ఉన్న ఈ డ్రైనేజీలో గతంలో అనేక వాహనాలు, వృద్ధులు పడిన ఘటనలు కూడా ఉన్నాయి. ఈ సమస్యపై అధికారులు ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు పట్టణ ప్రజా సంఘాల అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ ముక్తకంఠంతో కోరుతున్నారు. వచ్చే మార్చి నెలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే సింగరకొండ తిరుణాల లోపు సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు విజ్ఞప్తి చేశారు.

భవానీ సెంటర్‌లో డ్రైనేజీలో నిలిచిన మురుగునీటి పారుదల

వాహనాల రాకపోకలకు ప్రమాదకరంగా మారిన మురుగు కాలువ

అడ్డంకులు సృష్టించడం నీతిమాలిన చర్య: గొట్టిపాటి

ప్రజాశక్తి-అద్దంకి

లోకేష్ పాదయాత్రకు ఆటంకాలు సృష్టించడం నీతిమాలిన చర్య అని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. సమన్యాయం అంటూ గొప్పలు చెప్పే వైసీపీ నేతలు లోకేష్ పాదయాత్రకు ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. యువగళానికి వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక ఇటువంటి నీతిమాలిన చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. నాడు జగన్ పాదయాత్ర చేస్తే చంద్రబాబు ప్రభుత్వం అన్ని విధాలా భద్రత కల్పించారని, ఇప్పుడు అడుగడుగునా ఆటంకాలు అలజడులు సృష్టించడం జగన్‌రెడ్డి పిరికితనానికి నిదర్శనమన్నారు. ఎవరి పాదయాత్రకూ లేని విధంగా లోకేష్ పాదయాత్రకు 39 నిబంధనలు పెట్టారు. ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన రాహుల్‌గాంధీ జోడోయాత్రకు ఎలాంటి నిబంధనలూ పెట్టలేదన్నారు. దీన్ని బట్టే వీళ్ల కుట్ర రాజకీయాలు అర్థమవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రను ఏదోవిధంగా అడ్డుకునేందుకు పోలీసులతో ప్రభుత్వం కుట్రలు చేయిస్తోంది. దురుద్దేశంతోనే వాహనాలు సీజ్ చేసి కార్యక్రమం జరగకుండా చేస్తున్నారని విమర్శించారు. కుప్పం, పలమనేరు, బంగారు పాళ్యంలో వచ్చిన జన ప్రభంజనం చూశాక వైసిపి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. అరాచక రాజకీయాలు నడుస్తున్న తరుణంలో యువతకు లోకేష్ అండగా వస్తున్నారు. ప్రభుత్వ కుట్రలు చూస్తుంటే లోకేష్ పాదయాత్రకు ప్రభుత్వం భయపడుతున్నట్లు తెలుస్తోందని అన్నారు. కొందరు పోలీసులు, ఈ ప్రభుత్వం చేసే కుట్రలు తిప్పికొట్టేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఎన్ని అవాంతరాలు సృష్టించినా పాదయాత్ర చేసి తీరుతామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

ప్రజాశక్తి-పంగులూరు

ఆటో డ్రైవర్ల అంతా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి ప్రమాదాలు లేకుండా చూడాలని, రేణింగవరం ఎస్‌ఐ తిరుపతిరావు కోరారు. బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, శనివారం సాయంత్రం రేణింగవరంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని ఆటో డ్రైవర్లతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ తిరుపతిరావు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో ఆటోలు ప్రమాదాలకు గురవుతున్నాయని, పరిమితికి మించిన జనాలను ఆటోలో ఎక్కించుకంటున్నారని, ప్రమాదాలు జరగటం వలన మరణాలు, గాయాల పాలవుతున్నారని ఎస్‌ఐ తిరుపతిరావు అన్నారు. ఇటీవల మండలంలోని జాగర్లమూడివారిపాలెం గ్రామ సమీపంలో జరిగిన ఆటో ప్రమాదం, అద్దంకి మండలం కలవకూరు సమీపంలో జరిగిన ఆటో ప్రమాదాలను ఆయన ప్రస్తావించారు. ఈ ప్రమాదాల వల్ల కూలి పనులు చేసుకునే పేద ప్రజలు చనిపోవడం, గాయాల పాలు అవటం జరిగిందని ఆయన చెప్పారు. ఆటో డ్రైవర్లు ఆటోలలో అత్యధిక సంఖ్యలో కూలీలను ఎక్కించుకోవడమే కాకుండా, ట్రాఫిక్ రూల్స్ కూడా పాటించడం లేదని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వలన ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని, అలా రూల్స్ పాటించని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నో యాక్సిడెంట్ డే గా చేయటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రమాదాలు లేని మండలంగా పంగులూరు మండలాన్ని తీర్చిదిద్దాలని ఎస్‌ఐ తిరుపతిరావు కోరారు . ఈ కృషిలో ఆటో డ్రైవర్లు అంతా సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు 'చెన్నుపాటి' మృతి

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలం అన్నంభొట్లవారిపాలెం ఎంపిటిసి సభ్యురాలు చెన్నుపాటి రమాదేవి భర్త వెంకటేశ్వర్లు(62) మృతి చెందారు. ఆయన గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. చిలకలూరిపేట ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటేశ్వర్లుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులుగా 2 పర్యాయాలు పని చేసి ప్రస్తుతం గ్రామ పార్టీ టిడిపి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వెంకటేశ్వర్లు మృతికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. మంచి కార్యకర్తను పార్టీ కోల్పోయిందన్నారు. కుటుంబానికి సానుభూతి తెలిపారు.

పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ సర్వీసులు

జిల్లా ప్రజా రవాణా అధికారి వై విజయకుమార్ రెడ్డి

ప్రజాశక్తి-రేపల్లె

మాట్లాడుతున్న ప్రజా రవాణా అధికారి

మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరిం చుకొని 18, 19వ తేదీలలో రేపల్లె డిపో నుంచి గోవాడ అరవపల్లి శ్రీశైలం పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు బాపట్ల జిల్లా ప్రజా రవాణా అధికారి వై విజయకుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం రేపల్లె డిపోలోని గ్యారేజీలు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపల్లె డిపో నుంచి గోవాడకు 20 బస్సులు ఆరవపల్లికి నాలుగు బస్సులు కోటప్ప కొండకు 20 బస్సులు, శ్రీశైలానికి నాలుగు బస్సులు తిరునాళ్లకు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. డీజిల్ రేట్ పెరిగినప్పటికీ ఆర్టీసీ ఎండి ఆదేశాల మేరకు పాత చార్జీలే వసూలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రేపల్లె నుంచి గోవాడకు రూ.45, రేపల్లె నుంచి అరవపల్లికి రూ.10 చార్జీలుగా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. త్వరలో బాపట్ల నుంచి రేపల్లె వయా నిజాంపట్నం మీదగా కొత్త ఆర్టీసీ సర్వీసును ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు మహాశివరాత్రి తిరునాళ్లకు వెళ్లే ప్రత్యేక సర్వీస్ బస్సులను సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ డి జాన్ సుందరం పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

ఎస్‌డబ్ల్యుఎఫ్ ధర్నా

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల డిపోలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా డిపో అధ్యక్షుడు జే శామ్యూల్ అధ్యక్షతన శనివారం ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి శామ్యూల్ మాట్లాడుతూ గత 5 నెలల నుంచి కార్మికులచే ఓటీ డ్యూటీలు చేయించుకొని ఓటీ ఆలవెన్స్ ఇవ్వడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. కార్మికులకు రావలసిన బకాయిలను పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు కుమార్ మాట్లాడుతూ కార్మికులకు 2017 పే స్కేలు అరియర్స్, 2017 నుంచి ఎన్‌కాష్‌మెంట్ పెండింగ్ ఉన్నాయన్నారు. అధికారులకు రావలసిన అలవెన్సులను డ్రా చేసుకునేందుకు ఎటువంటి ఆటంకాలు ఉండవని అన్నారు. కార్మికులకు రావలసిన వాటికి మాత్రం సవాలక్ష అడ్డంకులు చెబుతున్నారని పేర్కొన్నారు. 2019లో కార్మికులు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న సర్క్యులర్‌ను అధికారులు వారి ఇష్టానుసారం ఉపయోగించు కుంటున్నారని, ఇది సరియైన పద్ధతి కాదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్మికులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని, లేనిచో ఆ డ్యూటీలను 8 గంటల డ్యూటీలుగా మార్చాలని డిమాండు చేశారు. ఈరోజు ఒక్కొక్క కార్మికునికి 4 నుంచి 5 లక్షల వరకు యాజమాన్యం బకాయిలు ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిపో కార్యదర్శి ఎస్ యోగానంద్, ఆర్టీసి కార్మికులు పాల్గొన్నారు.

అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- సంతమాగులూరు

హైకోర్టు ఆదేశాల ప్రకారం 3-4-2021 నుంచి 3-2-2023వ తేదీ వరకు ఏల్చూరు గ్రామ పంచాయతీలో జరిగిన 36 లక్షల రూపాయల అక్రమ లావాదేవీల సొమ్మును సంబంధిత అధికారుల నుంచి రికవరీ చేసి, సంబంధిత అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, హైకోర్టు ఉత్తర్వులను అమలు పరచాలని, ఏల్చూరు ఎంపీటీసీ సభ్యులు ఓరుగంటి కోటిరెడ్డి, ఎం రమాదేవి డిమాండ్ చేశారు. శనివారం ఏల్చూరు గ్రామంలోని ఓరుగంటి కోటిరెడ్డి నివాసంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏల్చూరు గ్రామపంచాయతీలో జరిగిన అక్రమాలపై 2021లో నాలుగు దఫాలుగా అప్పటి ప్రకాశం జిల్లా అధికారులకు స్పందన కార్యక్రమంలో అర్జీ ఇచ్చామన్నారు. ఇచ్చిన అర్జీపై అప్పటి పంచాయతీ అధికారి, డిఎల్‌పిఓను విచారణకు పంపారన్నారు. డిపిఓకు 3-4-2021 నుంచి 18-9-2021 తేదీ వరకు జరిగిన అక్రమ లావాదేవీల గురించి రెండు నివేదికలను అందజేశామన్నారు. పై నివేదిక ఆధారంగా గ్రామపంచాయతీలో జరిగిన అవకతవకలపై సంబంధిత ఈవోఆర్‌డి ప్రసాదరావుపై, గ్రామ కార్యదర్శులు వి శ్రీనివాసరావు, షకూర్‌లకు ఛార్జ్ మెమో, గ్రామ సర్పంచి మందా సూరిబాబుకు నోటీసు ద్వారా పంచాయతీలో జరిగిన అక్రమ లావాదేవీలు 14,88,057 రూపాయలకు సంజాయిషీ కోరామన్నారు. దీనిపై జిల్లా పంచాయతీ అధికారి ఎలాంటి సమ్మతి తెలియచేయలేదని తెలిపారు. ఈఓఆర్‌డి, పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని 2022లో జిల్లా కలెక్టర్‌ను కోరామన్నారు. ఆర్‌ఓసి నెంబర్ 1247/2021 ద్వారా పైన తెలిపిన వారిపై చట్టం 1995 ప్రకారం 42(1) ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారన్నారు. కానీ అక్రమ లావాదేవీలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ వేశామన్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోవడం వలన, గ్రామ పంచాయతీలో ఏదైతే చార్జిమెమో, నోటీసలలో అక్రమ లావాదేవీలు జరిగిన బిల్లులను తప్పుబట్టి ఉన్నారో, అదే బిల్లులను మరలా 8-4-2022 న మూడు బిల్లులను రెండుసార్లు సిఎఫ్ఎంఎస్ ద్వారా గ్రామ కార్యదర్శులు శ్రీనివాసరావు, షకూర్ లాగిన్ ద్వారా సర్పంచి 2022లో మూడు దఫాలుగా 10 లక్షల 64 వేల రూపాయలను డ్రా చేశారని తెలిపారు. ఇదేవిధంగా గ్రామపంచాయతీలో తదుపరి ఇప్పటివరకు మరొక పది లక్షల రూపాయలను అక్రమ లావేదేవీలు జరిపారని వారు ఆరోపించారు. మండల ఈఓఆర్‌డి తన విధి నిర్వహణలో నెలలో ప్రతి గ్రామ సచివాలయాన్ని ఒకసారి తనిఖీ చేసి, జిల్లా అధికారులకు రిపోర్ట్ ఇవ్వవలసి ఉంది. కానీ ఈఓఆర్‌డి ఎలాంటి తనిఖీలు చేయకుండానే జిల్లా అధికారులకు, మండలంలోని 20 గ్రామ పంచాయతీలు తనిఖీ చేసినట్లు నివేదిక సమర్పించుకుంటారని వారు తెలిపారు. ఇదే విషయంపై మండల సర్వసభ్య సమావేశంలో ఈఓఆర్‌డిని నిలదీశామన్నారు. హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ మూలంగా, ప్రిన్సిపల్ సెక్రెటరీకి, పంచాయతీరాజ్ కమిషనర్‌కు, ప్రకాశం జిల్లా కలెక్టర్‌కు, మండలంలోని ఈఓఆర్‌డికి, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సర్పంచిపై పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల ద్వారా హైకోర్టు ఆదేశించిందన్నారు.

హైకోర్టు ఉత్తర్వులను పాత్రికేయులకు తెలుపుతున్న ఎంపీటీసీ మెంబర్ ఓరుగంటి కోటిరెడ్డి

ప్రజాఉద్యమాలకు పాటలే ఊతం

ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్

ప్రజాశక్తి-రేపల్లె

పాటలే ప్రజా ఉద్యమాలకు ఊతమని ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్. అనిల్‌కుమార్ చెప్పారు. ప్రజానాట్యమండలి రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు 4, 5, 6 తేదీలలో పోరాటాలకు పురిటిగడ్డ అయిన రేపల్లెలో మైనేని సీతారామయ్య కల్యాణ మండపంలో శనివారం ప్రారంభమయ్యాయి. శిక్షణా తరగతుల ప్రారంభం సందర్భంగా ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో, ఆంధ్రప్రదేశ్ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజానాట్యమండలి కీలకపాత్ర పోషించిందన్నారు. దున్నేవాడికే భూమి కావాలని, బానిసత్వానికి, వెట్టిచాకిరికీ వ్యతిరేకంగా అంతరాలు లేని సమాజం కోసం, దోపిడి వ్యవస్థ అంతం కోసం.. సమసమాజ స్థాపన కోసం ప్రజానాట్యమండలి కళాకారులు చేసిన కృషి వెలకట్టలేనిదని తెలిపారు. దేశభక్తి, అభ్యుదయ భావాలను పునికిపుచ్చుకొనే కళాకారులను తయారు చేయాలన్నారు. నీళ్ల, నిధులు, నియామకాలు ఉంటాయని వాగ్దానాలు చేసిన పాలకులు కళాకారులను పట్టించుకోలేదని, కొంతమంది కళాకారులకు సాంస్కృతిక సారధి ద్వారా ఉపాధి కల్పించి చేతులు దులుపుకున్నారని అన్నారు. కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర శిక్షణా తరగతులకు రాష్ట్రం నలుమూలల నుంచి వందలాది కళాకారులు తరలివచ్చారు.

మాట్లాడుతున్న ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్

వారిలో కుటుంబాలకు కుటుంబాలు కదిలి వచ్చినవారే ఎక్కువ. ముఖ్యంగా బడి ఈడు పిల్లల దగ్గర నుంచి కాలేజీ పిల్లల వరకు ఎక్కువగా కళారూపాల్లో పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి బహిరంగ వేదికపై ప్రదర్శించిన అనేక కళారూపాలు ప్రేక్షకులను ఆలోచింపజేసేవిగా ఉన్నాయి.

కళలనే ఆయుధంగా మలుచుకోవాలి

సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపడానికి కళలను ఆయుధంగా మలుచుకోవాలని ప్రజాశక్తి దినపత్రిక సంపాదకులు బి.తులసీదాస్ అన్నారు. కుల, మత ఆధిపత్య భావజాలాన్ని అడ్డుకొని.. విశాల సాంస్కృతిక ఉద్యమం దిశగా అడుగులు పడాలని పేర్కొన్నారు. శిక్షణ తరగతుల ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో కుల, మత ఆధిపత్య భావజాల వ్యాప్తి జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రజాతంత్ర, లౌకికవాదులపై ఉందన్నారు. మతోన్మాద శక్తులు సాంస్కృతిక రంగాన్ని తమ గుప్పెట్లోకి తీసుకునే ప్రయత్నాలను తీవ్రం చేశాయన్నారు. అభ్యుదయ సాహిత్యానికి, కళాకారులకు నిలయంగా ఉన్న కళా సంస్థలను నిర్వీర్యం చేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజానాట్యమండలి కర్తవ్యం మరింత పెరిగిందన్నారు. సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు, సమస్యల ఇతివృత్తంగా ప్రజాకళారూపాలను రూపొందించి ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి మరింత కృషి జరగాలని ఆకాంక్షించారు. కళాకారుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమకాలీన రాజకీయ అంశాలపై నూతన రచనలు తీసుకొచ్చి విశాల, ప్రత్యామ్నాయ సాంస్కృతిక ఉద్యమానికి అడుగులు పడాలని ఆకాంక్షించారు.

శిక్షణ తరగతులకు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. శిక్షణ తరగతులకు సూచికగా ప్రజానాట్యమండలి జెండాను ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇ.నాగరాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సిహెచ్ మణిలాల్, షేక్ ఖాశిం పాల్గొన్నారు.

విరుద్ధ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

డిఇఒకు యుటిఎఫ్ జిల్లా శాఖ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విరుద్ధమైన ఉత్తర్వులను జిల్లా విద్యా శాఖాధికారి వెంటనే ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు ఓవి వీరారెడ్డి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎపిఒగా కెవి ప్రసాద్‌ను వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేర జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో నియమించారన్నారు. అనేక మంది ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో పనిచేయిస్తున్నారన్నారు. ఆర్‌సి నెంబర్ 6092/ఏ1/2014 తేది: 2.2.2023 కమిషనర్ మౌఖిక ఉత్తర్వుల పేరుతో డిఇఒ ఏపిఒను రిలీవ్ చేశారన్నారు. ఇది సమంజసమైన నిర్ణయం కాదని, ఈ ఉత్తర్వులను ఖండించారు. కెవి.ప్రసాద్ సౌమ్యుడని, డిఇఒ కార్యాలయం కోరిన మేరకు ఏపిఒగా వచ్చారని, ఒక ఉపాధ్యాయ సంఘం ఇచ్చిన అవాస్తవ కారణాలతో మరొక సంఘ సభ్యుడైన కెవి.ప్రసాద్‌ను రిలీవ్ చేయటం సరైంది కాదన్నారు. సంఘాలు, ఉపాధ్యాయుల మధ్య భేదాభిప్రాయాలకు డిఇఒ అవకాశం ఇచ్చినట్లు అవుతుందన్నారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ డిఇఒ కార్యాలయంలో ఎవరినీ వదలకుండా అందరినీ రిలీవ్ చేయాలన్నారు. కక్షపూరిత చర్యలకు డిఇఒ కార్యాలయం పూనుకుంటే యుటిఎఫ్ జిల్లా శాఖ ప్రత్యక్ష ఆందోళనా కార్యక్రమాలు చేపడుతామన్నారు. వెంటనే ప్రసాద్‌ను విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

బడ్జెట్‌పై నిరాశ

కేంద్ర బడ్జెట్ అంకెలగారడిగా మారింది. చూపిన అంకెల్లో జిల్లాకు ఎంతనేది ఇపుడు ప్రశ్నార్ధకంగా మారింది. కేంద్ర బడ్జెట్‌పై ఆశలు పెట్టుకున్న ప్రజానీకానికి దాన్నుంచి మనకేమి వస్తుందనేదీ స్పష్టత లేదు. మద్యతరగతి వర్గాలకు మేలు చేసినట్లుగా ఆదాయపన్ను శ్లాబులను పెంచారు. గరిష్టఆదాయం రూ.5లక్షల నుంచి రూ.7లక్షలకు పెంచారు. వాస్తవానికి ఆదాయపన్ను పరిమితి పెంచినా కట్టాల్సిన ప్రజల ఆదాయాలు పెరగలేదు. నిరుద్యోగం పెరగడంతోపాటు ప్రపంచ ఆర్థికసంక్షోభం సాఫ్ట్‌వేర్ రంగంపై ప్రభావం చూపింది. ఇప్పటి వరకూ విదేశాల్లో ఉద్యోగాలు చేసే సాఫ్ట్‌వేర్ నిపుణులనుంచి గ్రామాలకుఎంతో కొంత వచ్చేది. ఇపుడు అది కూడా ఆగిపోయింది. ఆదాయం పన్ను పెంపు బాగానే ఉన్నా దానిద్వారా లబ్ధిపొందే అర్హుల సంఖ్య కూడా తగ్గింది. అనేకరంగాలకు కేటాయింపులు అంకెలగారడిగానే కనిపిస్తోంది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పెద్దగా భారాలు లేవన్నట్లుగా చూపారు. అయితే స్పష్టంగా జిల్లా విషయానికి వస్తే ఏ ప్రాజెక్టుకూ నిధులు కనిపించలేదు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కూడా బడ్జెట్‌పై నిరాశాభావం వ్యక్తం చేశారు. అన్ని రాజకీయపార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. జిల్లా వెనుకబాటు తనం కోసం గతంలోనే అసెంబ్లీ నుంచి తీర్మానం కేంద్రానికి వెళ్లింది. ప్రత్యేకహెూదాతోపాటు దీనిపైనా ఆశలుపెట్టుకున్నారు. దీని ప్రస్తావనే లేదు. కనిగిరి పారిశ్రామికవాడ అతీగతీలేదు. దొనకొండ పరిశ్రమల కేంద్రానికి ఎటువంటి భరోసాలేదు,. వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తే రైతులకు, నిర్వాసితులకు మేలు జరిగేది.దీనికి నిధులు తెచ్చుకునేయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా ప్రయత్నం జరిగినట్లు కనిపించడం లేదు. వచ్చే సెప్టెంబరులో దీనిని ప్రారంభించాల్సి ఉంటే ఇప్పటికీ ప్యాకేజీలు ఇవ్వలేదు. ఇంకా తీరప్రాంతంలో ప్రతిపాదిత ప్రాజెక్టులకు నిధులు లేవు. కేంద్ర విద్యాసంస్థల ప్రస్తావనలేదు. రైల్వే ప్రాజెక్టుల ఊసేకనిపించలేదు. ఉన్నవాటికి నిధులు చూపారా?అంటే అదీ స్పష్టత లేదు. పొగాకు రైతులకు భరోసా ఇవ్వలేదు. మాండూస్ తుఫాను వల్ల తీవ్రంగా దెబ్బతిన్నారు. ఇలా ఇలా ఏ రంగానికి కూడా కేంద్రం నుంచి భరోసా కనిపించలేదు. బడ్జెట్ భారీ అంకెల గారడిగానే ఉందనే విశ్లేషణలే కీలకంగా ఉన్నాయి.

బాపట్ల జిల్లాలో దళితులపై దాష్టీకం జరిగింది. నదీపరివాహక భూములను సాగుచేసుకునే దళితులపై పెత్తందారులు దాడి చేశారు. పేదలు ఎక్కడా ప్రభుత్వ భూములను కూడా సాగుచేసుకునే పరిస్థితి లేకుండా చేస్తున్నారు. పెత్తందారుల ఆగడాలను అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. పెత్తందారులపై మొక్కుబడిగా కేసులు బనాయించారు. దళితులకు అండగా ఉన్న నేతలపైనా కేసులు పెట్టారు. దళితులు జీవితాంతం లేదా తరతరాల భూమిలేకుండానే వెట్టిచారికితోనే జీవించాలనే సూత్రం ఇక్కడ బోధపడుతోంది. ప్రభుత్వ భూములను కూడా దళితులకు దక్కకుండా చేసే పెత్తందారుల తీరు ఇక్కడ స్పష్టంగా ఉంది. ప్రభుత్వం ఎవరిపక్షాన ఉందనేదీ ఇక్కడ తేటతెల్లమైంది. దాడి చేసిన దోషులను శిక్షించాలని సిపిఎం, వ్యవసాయకార్మికసంఘం, కేవీపిఎస్ తదితర సంఘాలు పోరాటాలు చేయాల్సి వచ్చింది. దళితులు ఎక్కడైనా కొద్దిగా ప్రభుత్వ భూమి ఉంటే దాంట్లో కాలుపెట్టేందుకు ఇప్పటికీ పెత్తందారులకు ఇష్టంగా లేదు. ఇదే ఆందోళనకరం.

జిల్లా ఆవిర్భావ దినోత్సవాన్ని యంత్రాంగం సాధాసీదాగా నిర్వహించింది. జిల్లాల పునర్విభజన జరిగాక దీనికి ఉన్న ప్రాధాన్యత కూడా పోయింది. ఏ లక్ష్యంతోనైతే 70ఏళ్ల క్రితం జిల్లాను ఏర్పాటు చేశారో లక్ష్యం నెరవేరకుండానే ఇపుడు మళ్లీ మూడు ముక్కలు చేశారు. జనాభిప్రాయానికి, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలకు భిన్నంగా ఏడాదిక్రితం జిల్లాల ఏర్పాటు జరిగింది. అయితే జిల్లాలను పునర్విభజన చేశాక ఏమైనా మార్పు ఉందా?అంటే ఏమీ లేదు. ఎక్కడ వేసినగొంగడి అక్కడే అన్నచందంగా మారింది. ప్రతిపాదిత ప్రాజెక్టులకు నిధుల్లేవు. వెనుకబాటు తనం వెంటాడుతోంది. వలసలు కొసాగుతున్నాయి.ఉపాధిలేదు.అందరికీ తాగునీరు అందడంలేదు. జిల్లాలో 350కిపైగా పాఠశాలలను విలీనం పేరుతో మూసేశారు. కిలోమీటరు దూరం వెళ్లి చిన్నపిల్లలు చదువులు సాగించాల్సిన పరిస్థితి దాపురించింది. నూతన విద్యావిధానాన్ని బలవంతంగా కేంద్రం మెప్పుకోసం అమలు చేయడం వల్లనే పాఠశాలలు మూతపడ్డాయి. సాగునీటి లక్ష్యాలు నెరవేరలేదు. రైతులకు గిట్టుబాటు ధరల్లేవు. పాలకులు మారిపుడల్లా కొత్త పథకాలు తెరపైకి వచ్చినా ఏ ఒక్కటే జిల్లాను ముందుకు తీసుకుపోలేదు. సంక్షేమపథకాలపైనే జనం ఆశలు పెట్టుకుంటున్నారు. కుటుంబాలకు శాశ్వత ఆదాయం లేదు. రేషన్‌కార్డుల సంఖ్యను పరిశీలిస్తేనే జిల్లాలో పేదరికంఎలా ఉందో విధితమవుతోంది. జిల్లా సమగ్రాభివృద్ధికి ఎందరో నిపుణులు, పార్టీలు సూచించిన ప్రతిపాదనలు తెరమరుగవుతున్నాయి.సహజవనరుల ఆదారంగా అభివృద్ధి అన్నది ఇప్పటికీ ఎండమావిగానే మారింది.

కేన్సర్ రహిత జిల్లా కోసం తోడ్పడాలి: కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కేన్సర్ వ్యాధి లేని ప్రకాశం జిల్లా కోసం ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా శనివారం ఒంగోలులోని స్థానిక చర్చి సెంటర్‌లో హెచ్‌సిజి ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో "3కె క్యాన్సర్ అవగాహన నడకను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం వలన ఈ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చున్నారు. క్యాన్సర్‌ను తొలిదశలోనే

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

గుర్తించి చికిత్స అందిస్తే ఈ వ్యాధిని నియంత్రించవచ్చన్నారు. గత మూడు సంవత్సరాలుగా దేశంలో సుమారుగా 8 లక్షల మంది క్యాన్సర్ బారిన పడ్డారని, ప్రతి ఏడాది రోగుల సంఖ్య పెరుగుతోందని, ఈ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల జీవన విధానంలో మార్పులు రావాలన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా ప్రకాశం జిల్లాలో వైద్య సేవలు విస్తృతం చేశామన్నారు. క్యాన్సర్ వ్యాధి నివారణ కోసం ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగేలా ఒంగోలు నగర పరిధిలో కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామమని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా హెచ్‌సిజి ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ సెంటర్ వారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, హెచ్‌సిజి ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ సెంటర్ వైద్య బృందం పాల్గొన్నారు.

మౌలిక వసతులను విస్మరించిన కేంద్ర బడ్జెట్

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పట్టణ ప్రజల అభివృద్ధి, ఉపాధిని, మౌలిక వసతులను కేంద్ర బడ్జెట్ విస్మరించిందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి తెలిపారు. సిపిఎం ఒంగోలు నగర కమిటీ సమావేశం దామా శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా జివి కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో పట్టణ ప్రజల మౌలిక సదుపాయాలు, ఇళ్ల నిర్మాణం, ఉపాధి, అభివృద్ధి పనులు కోసం నిధులు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. పట్టణాల్లో అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తే తప్ప పట్టణాల అభివృద్ధి జరగదని తెలిపారు. నగరంలో టిడ్కో ఇళ్ళు నిర్మాణం నత్త నడకన సాగుతుందని

మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

పేర్కొన్నారు. మంచినీటి ప్రాజెక్టులు పెండింగ్‌లోఉన్నాయని, మౌలిక సదుపాయాల కల్పనకు స్థానిక ప్రభుత్వ నిధులతో పాటు, కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తే పట్టణాల అభివృద్ధి జరుగుతుందన్నారు. పట్టణంలో ఉపాధి హామీ పథకం అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పట్టణంలో చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పన దొరికేలా చూడాలని, కేంద్ర బడ్జెట్ పట్టణ ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా లేదని తెలిపారు. నగర ప్రజల అభివృద్ధిని, మౌలిక సదుపాయాల కల్పనను నిర్లక్ష్యం చేసే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు. సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి జి. రమేష్ మాట్లాడారు. సమావేశంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఏ శ్రీనివాసులు ,ఎస్‌డి హుస్సేన్, దారా వెంకటేశ్వర్లు, కె. శ్రీనివాసరావు ,శ్రీరామ శ్రీనివాసరావు, కె. శ్యామ్, ఎమ్‌డి యాసిన్ పాల్గొన్నారు.